RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక


www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 118 | శనివారం, జూన్ 8, 2024 | పేజీలు : 4

### ఈవిఎం ట్యాంపరింగ్ పై మాజీ ఎంఎల్‌ఏ కేతిరెడ్డి ఆరోపణలు


ధర్మవరం: వైసిసి మాజీ ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి శుక్రవారం ఓ విడియో విడుదల చేశారు. అందులో ఆయన ఈవిఎం ట్యాంపరింగ్ జరిగినట్లు అనుమానం వ్యక్తం చేశారు. పక్కా గెలుస్తామనుకున్న 80 స్థానాల్లో వెనుకబడ్డామన్నారు. ఎలక్షన్ సెఫాలజిస్ట్ ప్రశాంత్ కిశోర్ ముందుగానే వైసిపికి 15 కన్నా ఎక్కువ సీట్లు రావని చెప్పారు. అంతేకాక టిడిపి కూటమికి 160 సీట్లు వస్తాయన్నారు. కెకె సర్వే కూటమికి 160 సీట్లు వస్తాయని తెలిపింది. ఎంపిక చేసుకున్న ప్రదేశాలలో ట్యాంపరింగ్ జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అనుమానాలున్నాయని కేతి రెడ్డి ఆరోపించారు.

## రామోజీ రావుకు తీవ్ర అస్వస్థ.. వెంటిలేటర్ పై చికిత్స



హైదరాబాద్: ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని స్టార్ హాస్పిటల్‌కు తరలించారు. రామోజీరావుకు ప్రస్తుతం వెంటిలేటర్‌పై వైద్యులు చికిత్స అందిస్తున్నారు. గతంలోనూ ఆయన అనారోగ్యంతో బాధపడ్డారు. వైరల్ ఫీవర్, వెన్నునొప్పి, ఊపిరితిత్తుల సమస్యలతో ఆయన బాధపడ్డారు. దీంతో రామోజీరావు యశోద ఆస్పత్రిలో చికిత్స పొందారు.. మళ్లీ అదే సమస్య పునరావృతమైంది.

## మోదీ విజన్ వల్లే అద్భుత విజయం : చంద్రబాబు



న్యూఢిల్లీ: ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ సమావేశంలో టిడిపి అధినేత చంద్రబాబు మాట్లాడుతూ, మూడునెలలు రేయింబవళ్లు మోదీ కష్టపడ్డారని అన్నారు. అందుకు తగ్గ ఫలితం దక్కిందన్నారు. మోదీ నాయకత్వంలో ప్రపంచ శక్తిగా భారత్ ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారన్నారు. భారతీయులు గ్లోబల్ లీడర్లు కాబోతున్నారని వివరించారు. "ఎన్డీయేను అధికారంలోకి తీసుకురావడానికి మోదీ రేయింబవళ్ల కష్టపడ్డారు. ఎన్డీయే అద్భుత మెజారిటీ సాధించింది. తన నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్రలో ఎంతోమంది నేతలను చూశాను.. కానీ మోదీ లాంటి పవర్‌ఫుల్ నేతలను ఎక్కడా చూడలేదు. ఏపీలో మోదీ కీలక ప్రచార సభలకు హాజరయ్యారు. మేకిన్ ఇండియా విజన్‌తో దేశాన్ని ముందుండి నడిపించారు. మోదీ విజన్ వల్లే దేశం అభివృద్ధిలో దూసుకుపోతోంది. అంతర్జాతీయ స్థాయిలోనూ భారత్ పేరు ప్రఖ్యాతులను మోదీ ఇనుమడింపజేశారు" అని ప్రశంసించారు.

### మోదీజీ... ప్రపంచానికి స్ఫూర్తి : పవన్ కళ్యాణ్

ప్రపంచానికే మోదీజీ ఒక స్ఫూర్తి అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు.



పార్లమెంటులో జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పవన్ మాట్లాడుతూ.. మోదీ ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మోదీ స్ఫూర్తితో ఏపీలో అద్భుత విజయం సాధించామన్నారు. మోదీ వెనుక తామంతా ఉన్నామని ప్రకటించారు. ఎన్డీయే పక్ష నేతగా మోదీకి తమ పూర్తి మద్దతును పవన్ ప్రకటించారు.




నల్గొండ- వరంగల్- ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ గెలుపొందారు. మూడు రోజులుగా సాగిన కౌంటింగ్ ప్రక్రియలో.. మొదటి ప్రాధాన్యత, రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో బీజేపీ అభ్యర్థితో పాటు 43 మంది అభ్యర్థులు ఎలిమినేట్ అయ్యారు. చివరకు బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి కూడా ఎలిమినేట్ కావడంతో తీన్మార్ మలనాన్న విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓటులో మల్లన్నకు రాకేశ్ రెడ్డి గట్టి పోటీ ఇచ్చారు. అయితే, ముందు నుంచీ తీన్మార్ మల్లన్న ఆధిక్యం చూపించారు. బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి ఏ రౌండ్‌లోనూ పోటీ ఇవ్వలేకపోయారు. చివరకు రాకేశ్ రెడ్డి ఎలిమినేషన్ కావడంతోనే తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమైంది. ఈ మేరకు ఎన్నికల అధికారి ప్రకటన చేశారు.

ప్రధానంగా తెలంగాణలో గత ప్రభుత్వం అవలంబించిన విధానాలపై ఆయన పోరాటం చేశారు. ఇలా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఆయన ఓ ట్రెండ్ సృష్టించారని చెప్పవచ్చు. ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతున్న తీన్మార్ మల్లన్నపై అనేక మార్లు దాడులు సైతం జరిగాయి. పోలీసుల వేధింపులు, అరెస్టులు తప్పలేదు. పలు కేసుల కారణంగా ఆయన కొద్దిరోజులు జైలు జీవితం సైతం గడిపారు. గతంలో భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చిన తీన్మార్ మల్లన్నౌ% వివిధ కారణాలతో ఆ పార్టీ నుంచి బయటకు వచ్చారు. ఆ తర్వాత కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తూ వచ్చారు. ప్రస్తుతం ఆ పార్టీ మద్దతుతోనే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు.

## ఎన్‌డిఏ కూటమి భారత్‌కు... ఆత్మగా నిలుస్తుంది



ఢిల్లీ: దేశ అభివృద్ధిలో సరికొత్త అధ్యాయం లిఖించామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. పార్లమెంట్ పాత భవనంలో ఎన్‌డిఏ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నడ్డా, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేనాని పవన్ కల్యాణ్, జెడియు నేత నితీశ్ కుమార్, జెడిఎస్ కుమార్ కుమారా స్వామి పాల్గొన్నారు. ఎన్‌డిఏ పక్షనేతగా నరేంద్రమోడీని కూటమి నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా మోడీ ప్రసంగించారు. ఎన్‌డిఏ పక్షనేతగా ఎన్నిక కావడం సంతోషంగాఉందన్నారు. వికసిత్ భారత్ స్వప్నాన్ని సాకారం చేసి తీరుతామని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా మనకుందని, గత పదేళ్లుగా సుపరిపాలన అంటే ఏంటో చూపించామని, ఈ కూటమి నేతలందరినీ చూస్తే సుపరిపాలన గుర్తుకు వస్తుందన్నారు. దక్షిణ భారత ప్రజల ఎన్‌డిఏను అక్కున చేర్చుకున్నారని, మరింత సంక్షేమం అందించే కూటమి మనకుందని, పేదరిక నిర్మూలనతోనే దేశాభివృద్ధి సాధ్యమని, అన్ని వ్యవస్థల్లో సాంకేతికత ప్రథమ స్థానంలో ఉందని మోడీ ప్రశంసించారు.

### అద్వానీ, ఎంఎం జోషితో... మోడీ భేటీ



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి దిగ్గజాలు లాల్ కృష్ణ అద్వానీ, మురళీ మనోహర్ జోషిలను శుక్రవారం ఢిల్లీలోని వారి నివాసాలలో కలుసుకున్నారు. వరుసగా మూడవ సారి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం కోరడానికి ముందు వారిద్దరితో మోడీ భేటీ అయ్యారు. ఎన్‌డిఏ పార్లమెంటరీ పార్టీ నేతగా, బిజెపి పార్లమెంటరీ పార్టీ నేతగా, లోక్‌సభలో బిజెపి నేతగా ఎంపికైన వెంటనే అద్వానీని మోడీ కలుసుకున్నారు. అద్వానీతో సమావేశం అనంతరం మోడీ బిజెపి మాజీ అధ్యక్షుడు మురళీ మనోహర్ జోషి నివాసానికి వెళ్లారు. ప్రధాని మోడీ ఆ తరువాత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో కూడా భేటీ అయ్యారు.



### ఎన్ డిఏ ప్రభుత్వ ఏర్పాటుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము... ఆహ్వానం

న్యూఢిల్లీ: ప్రధాని మోడీ ఎన్ డిఏ ఎంపీలతో కలిసి రాష్ట్రపతి భవన్ కు శుక్రవారం వెళ్లారు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా మోడీ , రాష్ట్రపతిని కోరారు. ఎన్ డిఏ మిత్రపక్షాలు ఆమోదించిన తీర్మానాన్ని పరిశీలించిన ముర్ము మోడీని మూడో సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఆహ్వానించారు. మోడీ ఆదివారం మూడో సారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. మోడీ తో పాటు పలువురు కేబినెట్ మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేయనున్నారు.

## కవిత జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు



న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బిఆర్ఎస్ ఎంఎల్ సి కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను రౌస్ అవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టు పొడిగించింది. సిబిఐ కేసులో రిమాండ్‌ను ఈ నెల 21వ తేదీ వరకు పొడిగించింది. జైల్లో చదువుకోవడానికి తనకు పుస్తకాలు కావాలని కవిత కోర్టును కోరింది. ఆమె విజ్ఞప్తికి కోర్టు ఆమోదం తెలిపింది. కవితకు జైల్లో ఎనిమిది పుస్తకాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. అంతకుముందు, మద్యం పాలసీ కేసులో కవిత పాత్రపై సిబిఐ సప్లిమెంటరీ ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది.

## పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్

బెంగళూరు: కర్నాటక బిజెపి ఎంఎల్ సి కేశవ్ ప్రసాద్ దాఖలు చేసిన పరువు నష్టం కేసులో శుక్రవారం కోర్టు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీ 42వ అదనపు చీఫ్ మెట్రోపాలిట్ మెజిస్ట్రేట్ కోర్టు ముందు హాజరయ్యారు. రాహుల్ గాంధీకి మాజీ ఎంపీ, ఉపముఖ్యమంత్రి డి.కె.శివ కుమార్ సోదరుడు డి.కె. సురేశ్ రూ. 75 లక్షలు విలువ చేసే తన ఆస్తిని షూరిటీ గా ఇచ్చారు. కాగా కోర్టు కేసు విచారణను జులై 30కి వాయిదా వేసింది. రాహుల్ గాంధీని స్వాగతించడానికి పార్టీ కార్యకర్తలు, అడ్వొకేట్లు కోర్టు ప్రాంగణంలోకి వచ్చారు. కోర్టు ప్రక్రియ ముగిశాక కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్ గాంధీకి అనుకూలంగా నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి శివకుమార్ ఒకే




కారులో కోర్టు ప్రాంగణానికి వెళ్లారు. రాహుల్ గాంధీ చాలా హ్యాపీ మూడ్ లో కనిపించడమే కాక, కారులో నుంచి పార్టీ కార్యకర్తలకు చేయి ఊపుతూ వెళ్లారు దీనికి ముందు రాహుల్ గాంధీకి విమానాశ్రయంలో సిద్ధ రామయ్య, శివకుమార్ స్వాగతం పలికారు. ఇకపోతే రాహుల్ గాంధీపై పెట్టిన పరువు నష్టం దావా విషయానికి వస్తే... కాంగ్రెస్ తన ప్రచారంలో భాగంగా బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓ ప్రకటన ఇచ్చింది. కర్నాటకలో బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ ప్రాజెక్టులు ఇవ్వడానికి 40 శాతం కమీషన్ ఛార్జీ చేస్తుందని ఓ ఫుల్ పేజీ ప్రకటనలో పేర్కొన్నారు.

## మోడీ వన్ థర్డ్ ప్రధాని మాత్రమే



న్యూఢిల్లీ: కేంద్రంలో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న ఎన్ డిఏ కూటమిపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరామ్ రమేశ్ వ్యంగ్యంగా మాట్లాడారు. 2024 లోక్ సభ ఎన్నికలు మోడీకి పరాజయాన్నిఅందించాయన్నారు. ఇప్పుడు మోడీ వన్ థర్డ్ ప్రధాని మాత్రమేనని చలోక్తి విసిరారు. మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ విషయం చెప్పారు. ఎన్ డిఏ అంటే నరేంద్ర, నాయుడు, నితీశ్ సర్కార్ అని ఎద్దేవా చేశారు. ఈ ముగ్గురు నేతలు ప్రధాని కుర్చీ కోసం అపసోపానాలు పడుతున్నారని అన్నారు. పార్లమెంటరీ ఎన్నికల్లో బిజెపి సాధించింది కేవలం 240 సీట్లు మాత్రమే. కానీ ప్రచారంలో 400 ప్లస్ అని ప్రచారం చేసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కావలసిన 272 సీట్ల మ్యాజిక్ ఫిగర్ కూడా చేరలేదు. అందుకోసమే బిజెపి మిత్ర పక్షాల మద్దతు కోరుతోంది. ప్రస్తుతం టిడిపి, జెడి(యూ) కీలక పాత్ర పోషిస్తున్నాయి.

## సంపాదకీయం

# దేశ హితవాద విజయం...!

దేశ సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా మూడోసారి మోడీ ప్రధానిగా విజయం సాధించారు. ఈ దేశ ప్రజల అభీష్టానికి అనుగుణంగా వచ్చిన విజయం ఇది. ఈ విజయం ఒక మహోన్నతమైన ప్రజా విజయం.ప్రజాస్వామ్య విజయం. జాతీయతా భావం సాధించిన విజయం. ఇది మతవాద విజయం కాదు దేశ హితవాద విజయం! ఈ దేశ ప్రజలు తమ భద్రత కోసం, తమ భవిష్యత్తు కోసం, భారతీయత కోసం, దేశాభివృద్ధి కోసం మోడీ–బీజేపీని ఎన్నుకున్నారని స్పష్టంగా తెలుస్తోంది. మోడీ–బీజేపీ సాధించిన ఈ విజయం దేశ ప్రజలు ప్రపంచానికి ఇచ్చిన ఒక ఘనమైన సందేశం! దేశంలో రెండు, మూడు దశల ఎన్నికలు పూర్తయ్యాక కూడా మోడీ గెలిచే పరిస్థితి లేదనీ, తడబాటులో, అసహనంలో మోడీ ఉన్నాడని.. ప్రజాస్వామ్యానికి హాని చేసే విధంగా వాస్తవాల్ని వక్రీకరించడానికి విపక్ష పార్టీలు చేసిన ప్రయత్నాలను ప్రజలు విఫలం చేశారు. దేశాభివృద్ధిని, దేశ భద్రతను, భారతీయతను, దేశ సామాజిక సామరస్యతను దెబ్బ కొట్టే శక్తుల్ని ఇవాళ ఈ దేశ సామాన్య ప్రజలు తమ ఓటుతో ఓడించారు. తెలంగాణ, ఆంధ్ర, ఒడిశా, రాష్ట్రాల్లో బీజేపీ సాధించిన ప్రగతి, వచ్చిన స్థానాలను పరిశీలిస్తే ప్రజలు తమకు భారతీయత, దేశ ఐక్యత, దేశ పటిష్టత ముఖ్యమని తెలుసుకున్నారనే క్షేత్ర వాస్తవాన్ని తెలియజెబుతున్నాయి. అప్పటిలాగే మరోసారి దేశ ప్రజలు బాధ్యతాయుతంగా మూడోసారీ ఇదే పార్టీని ఎన్నుకుని దేశాన్ని గెలిపించుకున్నారు. దేశాభివృద్ధిని, దేశ భద్రతను, భారతీయతను, దేశ సామాజిక సామరస్యతను దెబ్బ కొట్టే శక్తుల్ని ఇవాళ ఈ దేశ సామాన్య ప్రజలు తమ ఓటుతో ఓడించారు. తెలంగాణ, ఆంధ్ర, ఒడిశా, రాష్ట్రాల్లో బీజేపీ సాధించిన ప్రగతి, వచ్చిన స్థానాలను పరిశీలిస్తే ప్రజలు తమకు భారతీయత, దేశ ఐక్యత, దేశ పటిష్టత ముఖ్యమని తెలుసుకున్నారనే క్షేత్ర వాస్తవాన్ని తెలియజెబుతున్నాయి. గత పదేళ్లుగా దేశంలో ప్రజాస్వామ్యం లేదని అంటున్నవాళ్లు ఈ విజయాన్ని తెలివితో, తెలివిడితో సిసలైన ప్రజాస్వామ్య విజయంగా తెలుసుకోవాలి. 'ప్రజాస్వామ్యం అంటే విదేశీ దుష్టశక్తుల ప్రయోజనాల కోసం పని చేసేటటువంటి, ప్రజల్లో విలువలేని, ప్రజలు ఎన్నుకోని ఏ వ్యక్తో ప్రధాని కావడం కాదు'. 'మాకు ఈ ప్రధానే కావాలి, ఈ ప్రభుత్వమే కావాలి' అని వరుసగా మూడోసారి ప్రజలు తమకు కావాల్సిన మోడీని, బీజేపీని ఎన్నుకోవడం నిజమైన ప్రజాస్వామ్యం. బీజేపీ,మోడీ పనితీరునే ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజలు తమకు కావాల్సిన ప్రభుత్వాన్ని ఎన్నుకున్నాక దాన్ని నిందించడం, నిరసించడం, అంగీకరించకపోవడం అప్రజాస్వామికం. ప్రజాస్వామ్య దేశంలో పౌరులందరూ ప్రజాతీర్పును శిరసావహించి గౌరవించి తీరాలి. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు మోడీ–బీజేపీ పనితీరుపై ఈ దేశ ప్రజల విశ్వాసాన్ని విశదం చేస్తోంది. ఇంకా మోడీకి, బీజేపీకి వ్యతిరేకంగా రభస చెయ్యడం వంటివి చేస్తే ప్రజాస్వామ్యాన్ని అవమానించడం, ప్రజల్ని అవమానించడం ఔతుంది. 1951, 57, 62 లలో వరుసగా నెహ్రూ ఎన్నిక కావడాన్ని అర్థం చేసుకోవడం చాలా తేలిక. గాంధీ హత్య నెహ్రూకు ఎంతో లాభించింది! హత్యానంతరం 'గాంధీ దైవం, నెహ్రూ దైవకుమారుడు' అన్న భావన నెహ్రూ విజయానికి ప్రధానమైన కారణం. 'కాంగ్రెస్ దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చింది' అన్న ప్రజల భావన కూడా నెహ్రూ విజయాలకు ఎంతో తోడ్పడింది. పటేల్ మరణించడం కూడా నెహ్రూకు లాభించింది. అప్పట్లో నెహ్రూ తప్పితే ఎవరూ లేని స్థితి ఉండేది. నెహ్రూకు సానుకూలంగా అప్పటి మీడియా ఉండేది. నాడు నెహ్రూ కన్నా గొప్పవారైన అంబేద్కర్ ఓడిపోవడాన్ని గమనిస్తే నెహ్రూ వరుసగా గెలవడం ఎట్లాంటిదో అర్థం చేసుకోవచ్చు. కానీ ఇవాల్టి పరిస్థితి వేరు. దేశ విరోధుల కుట్రలు, విదేశీ మాఫియాలు, దేశ వ్యతిరేక ఎకో సిస్టమ్, ప్రాంతీయతా వాదం, మోడీకి వ్యతిరేకమైన 73% ముస్లిం ఓటు, వ్యతిరేక మీడియా పన్నాగాలు, దారుణమైన వ్యతిరేకతతో పత్రికారచనల దాడి, విద్వేష వాదం, విదేశాల డబ్బుతో ఓటర్లను కొనడం వంటి పరిణామాల మధ్య వరుసగా మోడీ మూడోసారి గెలవడం నెహ్రూ గెలుపులకన్నా ఎంతో ప్రశస్తమైంది. 2014లో బీజేపీ అధికారంలోకి రాకపోయి ఉండుంటే మన దేశం అల్లకల్లోలం అయిపోయి ఉండేదని ప్రజలు తెలుసుకున్నారు. అందుకే బాధ్యతాయుతంగా మోడీ–బీజేపీని ఎన్నుకుని ప్రజలు దేశాన్ని దక్కించుకున్నారు. అప్పటిలాగే మరోసారి దేశ ప్రజలు బాధ్యతాయుతంగా మూడోసారీ ఇదే పార్టీని ఎన్నుకుని దేశాన్ని గెలిపించుకున్నారు. దేశాభివృద్ధిని, దేశ భద్రతను, భారతీయతను, దేశ సామాజిక సామరస్యతను దెబ్బ కొట్టే శక్తుల్ని ఇవాళ ఈ దేశ సామాన్య ప్రజలు తమ ఓటుతో ఓడించారు. తెలంగాణ, ఆంధ్ర, ఒడిశా, రాష్ట్రాల్లో బీజేపీ సాధించిన ప్రగతి, వచ్చిన స్థానాలను పరిశీలిస్తే ప్రజలు తమకు భారతీయత, దేశ ఐక్యత, దేశ పటిష్టత ముఖ్యమని తెలుసుకున్నారనే క్షేత్ర వాస్తవాన్ని తెలియజెబుతున్నాయి.

# ఆర్థిక వ్యవస్థను మోడీ పరుగులు తీయించారు: చంద్రబాబు

ఢిల్లీ: ఎన్‌డిఎను అధికారంలోకి తీసుకరావడానికి పిఎం మోడీ రేయింబవళ్లు కష్టపడ్డారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ఆరంభం నుంచి చివరి వరకు మోడీ కష్టపడ్డారని, ఆంధ్రప్రదేశ్‌లోనూ మూడు బహిరంగ సభలు, ర్యాలీలో మోడీ పాల్గొన్నారని పేర్కొన్నారు. పాత పార్లమెంటు భవనంలో శుక్రవారం ఉదయం ఎన్‌డిఎ ఎంపిల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి ఎంపిలు, మిత్రపక్షాల ఎంపిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. విజనరీ నాయకుడు మోడీ నేతృత్వంలో భారత్ అభివృద్ధిలో ముందు వరసలో ఉంటుందని, దూరదృష్టి కలిగిన మోడీ ఆర్థిక వ్యవస్థను పరుగులు తీయించారని ప్రశంసించారు. మోడీ నేతృత్వంలో 2047 నాటికి భారత్ నంబర్ వన్‌గా నిలుస్తుందని బాబు కొనియాడారు. సరైన సమయంలో సరైన నాయకత్వం భారత్‌కు అందివచ్చిందని, మోడీ నాయకత్వంలో భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగడంతో పాటు పేదరిక రహితంగా భారత్ మారుతుందన్నారు.



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలలో 90 శాతం స్థానాలు గెలిచామని, మేకిన్ ఇండియాతో భారత్‌ను వృద్ధిపథంలో నడిపారని, ప్రపంచ వ్యాప్తంగా భారత్ ప్రతిష్ఠను ఇనుమడింప చేశారని మెచ్చుకున్నారు. ఎన్‌డిఎ లోకసభ పక్ష నేతగా మోడీ పేరును బిజెపి నేత రాజ్ నాథ్ సింగ్ ప్రతిపాదించారు.

## కంగనా చెంపపై కొట్టిన సీఐఎస్‌ఎఫ్ కానిస్టేబుల్‌కు సోదరుడు మద్దతు.. లక్ష రివార్డు ప్రకటించిన పంజాబ్ వ్యాపారి



చండీగఢ్: నటి నుంచి రాజకీయ నాయకురాలిగా మారిన కంగనా రనౌత్‌ను చెంపపై కొట్టిన సీఐఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుల్ కుల్విందర్ కౌర్ చర్యను ఆమె సోదరుడు సమర్థించాడు. రైతు నాయకుడు, పంజాబ్‌లోని కపుర్తలా కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ కార్యదర్శి అయిన షేర్ సింగ్ మహివాల్ తన సోదరికి మద్దతుగా నిలిచాడు. ఈ సంఘటన గురించి మీడియాతో ఆయన మాట్లాడాడు. 'చండీగఢ్ ఎయిర్‌పోర్ట్‌లో ఏదో జరిగిందని మీడియా ద్వారా తెలిసింది. కంగనా మొబైల్, పర్సు తనిఖీ చేసిన సమయంలో ఈ సంఘటన జరిగిందని నాకు అర్థమైంది. మహిళలు వంద తీసుకుని రైతుల నిరసనలో పాల్గొన్నట్లు కంగనా అన్నదానిపై నా సోదరి మానసికంగా చాలా కోపంతో ఉన్నది. అదే ఈ సంఘటనకు దారి తీసింది. సైనికులు, రైతులు ఇద్దరూ ముఖ్యమైనవారు. అన్ని విధాలుగా వారి విధులను నిర్వర్తిస్తున్నారు. ఈ విషయంలో మేం ఆమెకు పూర్తి మద్దతుగా ఉంటాం' అని అన్నాడు. మరోవైపు హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నియోజకవర్గం నుంచి బీజేపీ ఎంపీగా గెలిచిన కంగనా చెంపపై కొట్టిన సీఐఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుల్ కుల్విందర్ కౌర్ చర్యను పంజాబ్‌కు చెందిన ఒక వ్యాపారి కూడా సమర్థించాడు. మొహాలీలోని జిరాక్‌పూర్‌కు చెందిన బిజినెస్ మ్యాన్ శివరాజ్ సింగ్ బెయిన్స్ ఆమెకు లక్ష రివార్డు ప్రకటించాడు. పంజాబీ ప్రజలు, పంజాబీ సంస్కృతిని రక్షించిన కుల్విందర్ కౌర్‌కు ఆయన సెల్యూట్ చేశాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# విద్యార్థులంతా...

- సర్కారు బడిబాట పట్టాలి – పకడ్బందీగా కార్యక్రమం నిర్వహించాలి..!
- ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద ఎత్తున విద్యార్థులను చేర్పించాలి
- విద్యార్థుల ప్రతిభపై వీడియోస్ రూపొందించండి
- వాట్సాప్ గ్రూపుల్లో సర్క్యులేట్ చేయండి – పాఠశాలలను మరింత బలోపేతం చేయాలి
- ప్రైవేటుకు దీటుగా తయారు చేయాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ప్రతినిధి:** బడికి బాట కార్యక్రమంపై అధికారులతో సమీక్ష ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ల్పాఠశాలల్లో పెద్ద ఎత్తున విద్యార్థులను చేర్పించాలని, బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. పద్ధతి ప్రకారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహణపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమంపై పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన బడిబాట కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి బడీడు పిల్లలను గుర్తించి వారి వివరాలు సేకరించాలని పేర్కొన్నారు. వారు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా కృషి చేయాలని తెలిపారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో 1 నుంచి ఐదో తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతోనూ సమావేశం నిర్వహించాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకొని అప్గ్రేడ్ అవుతున్న ఐదు నుంచి ఆరు సంవత్సరాల ఉన్న చిన్నారులను అందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం విజయవంతమైతే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ, విద్యా బోధన, ఆటపాటలు, ప్రత్యేక కార్యక్రమాలు, విహార యాత్రలపై షార్ట్ వీడియోలు 2, 3 రోజుల్లో రూపొందించాలని ఆదేశించారు. వాటిని అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు పంపడంతో పాటు వివిధ గ్రూపుల్లో పెద్ద ఎత్తున షేర్ చేయాలని సూచించారు. దీనిపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మంచి గుర్తింపు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ షెడ్డు, టాయిలెట్స్ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని, ఈ మేరకు ఈజీఎస్ ద్వారా నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. ఈ నెల 10వ తేదీ వరకు పాఠ్యపుస్తకాలు అందించడంతోపాటు యూనిఫామ్స్ విద్యాశాఖ అధికారులు సిద్ధం చేసి ఉంచాలని సూచించారు. పాఠశాలల్లో శానిటేషన్ సంబంధించిన పనులు చేపట్టాలని పేర్కొన్నారు. పాఠశాలల అభివృద్ధికి సంబంధించి అన్ని వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు శాతం తక్కువ ఉన్నచోట పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. జులైలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు షూస్ అందించే ఏర్పాట్లు చేస్తానని వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలను సైతం మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతిభ గల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను గుర్తించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు, జడ్పి సీఈఓ శ్రీనివాస్, డీపీఓ రవీందర్, డీఆర్డీఓ శ్రీధర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఇన్చార్జి మెప్మా పిడి స్వరూపారాణి, తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్‌లోనూ సూపర్ సిక్స్!

## మోదీ పరివారంలో ఆరు బెర్తులు గ్యారెంటీ



ప్రధాని మోదీ 3.0 జమానాలో ఏపీకి ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోంది. మోదీ హ్యాట్రిక్ చరిత్రకు ఏపీ ఎంపీలే కీలకాధారం అయ్యారు. పదేళ్లగా పార్లమెంటులో తగిన బలం ఉన్నప్పటికీ%ౌ% కేంద్రం పెద్దలు కనీసం కన్నెత్తని చూడని స్థితిని ఏపీ ఎంపీలు ఎదుర్కొన్నారు. ఇక సీఎంలు.. ప్రధాని మోదీ ప్రసన్నత.. అప్పాయింట్ మెంట్ కోసం ఎదురు చూసిన ఘటనలెన్నో ఉన్నాయి. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో మళ్లీ ఏపీకి పునర్ వైభవం రానున్నట్టు స్పష్టం అవుతోంది. 1998 నుంచి 2004 నాటి కాలం మళ్లీ వస్తుందన్న ప్రజల్లో ఆశలను చిగురింపజేస్తోంది. అటల్ బిహారీ వాజ్‌పేయి సర్కారును నిలబెట్టటంలో.. అప్పటి సీఎం చంద్రబాబు ఎలాంటి పాత్ర పోషించారో.. తాజా పార్లమెంటులోనూ అదే చక్రం తిప్పే అవకాశం లభించింది. ఈ స్థితిలోనే మోదీ సర్కారులో ఎంత మంది ఏపీ ఎంపీలు కేంద్ర మంతులవుతారనే అంశం ప్రస్తుతం చర్చకు వస్తుండగా.. ఇదే అందరిలో ఉత్కంటకు గురిచేస్తోంది.

**ఏపీ కూటమికి సూపర్ సిక్స్**

నరేంద్ర మెదీ కేబినెట్లో ఏపీ ఎంపీలకు నాలుగు లేదా ఐదు బెర్తులు లభించే అవకాశం కనిపిస్తోంది. టీడీపీ నుంచి ముగ్గురికి, బీజేపీ, జనసేన నుంచి ఒక్కొక్కరికి మంత్రి పదవి ఖాయమని ప్రచారం జరుగుతోంది. కనీసం నాలుగు మంత్రి పదవులు, లోక్ సభ స్పీకర్ కోసం టీడీపీ యత్నిస్తున్నట్టు తెలుస్తోంది. టీడీపీకి రెండు మంత్రి పదవులు, ఒక సహాయ మంత్రి పదవి లేదా డిప్యూటీ స్పీకర్ ఇవ్వాలని బీజేపీ ఆలోచిస్తున్నట్టు సమాచారం. కాగా, బీజేపీ నుంచి పురందేశ్వరికి ఉత్తరాంధ్ర నుంచి రామ్మోహన నాయుడు, గోదావరి జిల్లాల నుంచి గంటి హరీశ్, పుట్టా మహేశ్ యాదవ్, కోస్తా జిల్లాల నుంచి లావు శ్రీకృష్ణ దేవరాయులు, వేముల ప్రభాకర రెడ్డి, పెమ్మసాని చంద్రశేఖర్, రాయలసీమ నుంచి బీకే పార్థసారథి పేర్లు ప్రచారంలో ఉన్నాయి. ఇక.. ఏపీ బీజేపీలో ఒకరికే చాన్స్ దక్కే అవకాశం ఉంది. మహిళా కోటాలో పురందేశ్వరి పేరు బీజేపీ అగ్రనాయకత్వం పరిశీలిస్తోందని సమాచారం. కేంద్ర మంత్రి వర్గంలో చోటు కోసం అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ యత్నిస్తున్నట్టు తెలుస్తోంది. జనసేన నుంచి మచిలీపట్నం ఎంపీ బాలశౌరికి సహాయ మంత్రి పదవి దక్కే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.

**తెరమీదకు కొత్త ఫార్ములా**

ఈసారి కేంద్రంలో బీజేపీకి కావాల్సినంత మెజార్టీ లేకపోకపోవడంతో మిత్రులపై ఆధారపడక తప్పలేదు. ఇక కేబినేట్‌లో కీలక శాఖలపై మిత్రుల డిమాండ్ తెరమీదకు వచ్చింది. ఈ స్థితిలో బీజేపీ కొత్త ఫార్ములాను తెరపైరి తీసుకొచ్చింది. ఎన్డీయేలో బీజేపీ తర్వాత ఎక్కువ సీట్లను టీడీపీ గెలుచుకుంది. తెలుగుదేశానికి 16 ఎంపీ సీట్లు వచ్చాయి. ఎన్డీయే భేటీకి హాజరైన చంద్రబాబును, కేంద్ర మంత్రి వర్గంలోకి రావాలని మోదీ ఆహ్వానించారు. టీడీపీ అధినేత ఒకే అన్నట్లు తెలుస్తోంది. ఎన్ని పదవులు ఇవ్వాలనేది కీలకంగా మారింది. ఇక బీజేపీ పెద్దలు, ఆర్ఎస్ఎస్ నేతలు నడ్డా నివాసంలో గురువారం భేటీ అయ్యారు. కేంద్ర మంత్రివర్గంలో 15 శాఖలు కీలకంగా మారాయి. ఎన్డీయేలోని మిత్రులు దాదాపు ఆయా శాఖలపై కన్నేశారు. దీంతో బీజేపీకి పెద్ద సమస్య వచ్చిపడింది. ఈ క్రమంలో ఆర్ఎస్ఎస్ కొత్త ఫార్ములాను తెరపైకి తెచ్చింది. నలుగురు ఎంపీలకు ఒక మంత్రి చొప్పున చేస్తే బాగుంటుందని సలహా ఇచ్చినట్టు ఢిల్లీ పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ లెక్కన టీడీపీ నాలుగు, జేడీయూకు మూడు, జేడీఎస్ కు, జనసేనకు ఒకటి దక్కనున్నట్టు తెలుస్తోంది.

**కాషాయ వ్యూహం**

ఆర్థిక, హెూం, రక్షణ, విదేశాంగ, కామర్స్, హెచ్ఆర్డీ శాఖలను తమ వద్ద ఉంచుకోవాలని బీజేపీ భావిస్తోంది. మిగతా శాఖలను మిత్రులకు సర్దుబాటు చేయాలనే యోచనలో ఉంది. ఎలా చూసినా ఈసారి ఏపీకి మూడు నాలుగు కేంద్ర పదవులు రానున్నాయని తెలుగు తమ్ముళ్లు లెక్కలు వేస్తున్నారు. టీడీపీ నాలుగు, ఏపీ బీజేపీకి ఒకటి లేదా రెండు, జనసేనకు ఒకటి వస్తుందని అంచనా వేస్తున్నారు వీటిలో రోడ్డు, షిప్పింగ్, ఐటీ, పట్టణ గ్రామీణాభివృద్ధి, పరిశ్రమల శాఖలను తీసుకోవాలని ఆలోచన చేస్తోంది. అన్నిటికంటే స్పీకర్ పదవిని టీడీపీ డిమాండ్ చేసినట్టు సమాచారం. కానీ బీజేపీ తలూపలేదని ప్రచారం.

## నీటమునిగిన ఐసిడిఎస్ కార్యాలయం

**బద్వేలు:** రాయచోటిలో శుక్రవారం కురిసిన ఓ మోస్తారు వర్షానికే సుండుపల్లె మార్గంలోని ఐసిడిఎస్ కార్యాలయం పూర్తిగా నీట మునిగింది. కార్యాలయంలోని విలువైన సామాగ్రి తో పాటు పలు రికార్డులు తడిచిపోయాయి. కార్యాలయపు గదుల్లోకి చేరిన నీటినిబకెట్ల ద్వారా ఐసిడిఎస్ సిబ్బంది తోడు వేస్తున్నారు.రాయచోటి ప్రాంతంలో గురువారం,రాత్రి, శుక్రవారం తెల్లవారుజామున ఓ మోస్తారు వర్షం కురిసింది. వర్షానికి రాయచోటి సుండుపల్లి రోడ్డు మార్గంలోనున్న ఐసీడీస్ కార్యాలయం పూర్తిగా జలదిగ్బంధానికి గురైంది. కార్యాలయం ఆవరణమంతా మోకార్టి లోతు నీళ్లలో నిండింది..కార్యాలయం ప్రాంగణంలో బుదద మట్టితో దర్శనమిస్తుంది..రూములలో నిలిచిన నీటిని ఐసిడిఎస్ సిబ్బంది బక్కట్ల ద్వారాబయటకు వేయడం జరిగింది. ఈ కార్యాలయం తక్కువఎత్తులోఉండడంతోపాటు రోడ్డు మరమ్మత్తులు ఇక్కడ జరుగుతుండడంతో కురిసిన వర్షం నీరు సరాసరిఆఫీసులోకి చేరినట్లు కూడా అధికారులు తెలియజేస్తున్నారు.

# మోడీ ఆత్మపరిశీలన చేసుకోవాలి

## - సచిన్ పైలెట్ హాట్ కామెంట్స్

**జైపూర్:** లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 240 సీట్లు మాత్రమే రావడంతో ఎన్డీఏ కూటమితో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. అయితే గత ఎన్నికల్లో బీజేపీ 303 సీట్లు సాధించగా.. ఈసారి 63 సీట్లు తగ్గాయి. ఓట్ల పరంగా చూస్తే.. 2019 ఎన్నికల్లో బీజేపీకి 37.7 శాతం ఓట్లు పొందగా.. ఈ ఎన్నికల్లో 36.56 శాతం ఓట్ల పడ్డాయి. అయితే కాంగ్రెస్ విషయంలో దీనికి విరుద్ధంగా ఉంది. గత ఎన్నికల్లో 52 సీట్లు మాత్రమే సాధించగా.. ఈసారి 99 సీట్లకు పెరిగాయి. ఓట్ల పరంగా.. గతంలో 19.70శాతం ఓట్లు రాగా, 2024లో 21.19శాతం ఓట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలపై బీజేపీపై కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఈ ఫలితాలపై బీజేపీ ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. 2024 ఎన్నికల్లో బీజేపీపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, అందుకే ఆ పార్టీకి సీట్లు తగ్గాయని కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ అన్నారు. ఈ సందర్భంగా గతలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వ్యవహరించిన తీరును గుర్తు చేశారు. 1989 ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీకి 197 సీట్లు మాత్రమే వచ్చాయన్నారు. అయినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని రాజీవ్ గాంధీని ఇతర పార్టీలు కోరాయి. అయితే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అతను ఒప్పుకోలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు స్పష్టమైన మెజార్టీ ఇవ్వలేదని, ప్రజలు తీర్పు తనకు అనుకూలంగా ఉంటే.. ఇంకా మరిన్ని సీట్లు వచ్చేవన్నారు. అందుకే రాజీవ్ గాంధీ తర్వాతి స్థానంలో ఉన్న మరో పెద్ద పార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని సూచించారని సచిన్ పైలట్ పేర్కొన్నారు. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 197 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. తర్వాతి స్థానంలో జనతాదళ్ పార్టీకి 143 స్థానాలు వచ్చాయి. ఈ సమయంలో ఏ పార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మెజార్టీ లేదు. అయితే ఆనాడు రాజీవ్ గాంధీ తిరస్కరించడంతో వీపీ సింగ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ 240 సీట్లు మాత్రమే వచ్చాయి. 272 మ్యాజిక్ ఫిగర్ దాటకపోయినా.. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమితో కలిసి 293 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ఈ విషయంపై కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ గతంలో రాజీవ్ గాంధీ వదులుకున్నట్లే.. నరేంద్రమోదీ కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించకూడదని సూచించారు. కాగా, ఈ ఎన్నికల్లో బీజేపీ తర్వాత కాంగ్రెస్ 99 స్థానాలను సాధించిన సంగతి తెలిసిందే.

# తిరుమలలో వాన

**తిరుమల:** తిరుమలలో వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములతో కూడిన వర్షానికి పలు ప్రదేశాల్లో భారీ వృక్షాలు నేలకూలాయి. ఎండ కాసినప్పటికీ 12 గంటల తర్వాత వాతావరణం మారిపోయింది. నల్లటి మేఘాలు తిరుమలను కప్పేశాయి. ఆ తర్వాత సుమారు గంటన్నర పాటు వర్షం కురిసింది. వర్షంతో సాయంత్రానికి తిరుమలలో చలి తీవ్రత పెరిగింది.

========================

# బెదిరింపులతో భయమేస్తోంది: యాంకర్ శ్యామల

**విజయవాడ:** ఏపీ ఎన్నికల సమయంలో యాంకర్ శ్యామల హాట్ టాపిక్‌గా మారింది. వైఎస్ జగన్ కోసం.. వైసీపీ గెలుపు కోసం ఆమె చాలానే ప్రచారం చేశారు. ఈ క్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన పవన్ కల్యాణ్‌పై శ్యామల చేసిన విమర్శలు తెగ వైరల్ అయ్యాయి. దీంతో ఆమెపై అటు టీడీపీ.. ఇటు జనసేన అభిమానులు మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక మీ సంగతి చెబుతామన్నట్లుగా వార్నింగ్‌లు కూడా ఇచ్చారు. అయితే అన్నట్టుగా ఏపీలో ఎన్డీయే కూటమి అఖండ విజయం సాధించింది. దీంతో పలువురు టీడీపీ, జనసేన అభిమానులు యాంకర్ శ్యామలను టార్గెట్ చేసి వార్నింగ్‌లు ఇస్తున్నారు. ఈ క్రమంలో శ్యామల ఓ వీడియో ద్వారా స్పందించారు. ఒకవైపు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు శుభాకాంక్షలు చెబుతూనే.. బెదిరింపు కాల్స్‌తో భయమేస్తోందంటూ ఆవేదన వ్యక్తం చేసింది.

============================

# ఏపీ కొత్త సీఎస్‌గా నీరభ్ కుమార్ ప్రసాద్

**- ఏపీ కేడర్‌కు చెందిన నీరభ్ కుమార్ 1987 బ్యాచ్ ఐఏఎస్ అధికారి**

**- ప్రస్తుతం రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు**

**- ప్రస్తుత సీఎస్ జవహర్ రెడ్డిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు**

ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ నియమితులయ్యారు. ఏపీ కేడర్‌కు చెందిన ఆయన 1987 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. తాజాగా నీరభ్ కుమార్ ప్రసాద్‌ను సీఎస్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ప్రస్తుత సీఎస్ జవహర్ రెడ్డిని బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఇక నీరభ్ కుమార్ బుధవారం ఉండవల్లిలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి వెళ్లారు. నీరభ్ కుమార్ ప్రస్తుతం రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారు. మరోవైపు సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి సమయం దగ్గర పడుతుండడంతో సీఎంఓ ఏర్పాట్లను ముమ్మరం చేసింది. సీనియర్ ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్ర సీఎంఓ బాధ్యతలు చూడనున్నారు. ఆయనను ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఇదిలాఉంటే.. జవహర్ రెడ్డిపై వైసీపీకి అనుకూలంగా పని చేశారనే అనేక ఆరోపణలు ఉన్నాయి. జవహర్ రెడ్డి రాజధాని పేరుతో విశాఖపట్నం, భోగాపురం సమీపంలోని రైతుల భూములను అక్రమంగా వైసీపీ నేతలకు కట్టబెట్టారని జనసేన నేత పీతల మూర్తి ఆరోపించారు. రైతులను బెదిరించి, వారి భూములను రాయించుకొని ఫ్రీ హోల్డ్ సర్టిఫికెట్ తెచ్చుకునట్టు పేర్కొన్నారు.

# బాలల భవితయే దేశ భవిష్యత్తు....!



ఈ నెల 19న మహారాష్ట్ర లోని పూణేలో ఓ మైనర్ అబ్బాయి మద్యం మత్తులో తన ముగ్గురు స్నేహితులతో కలిసి అత్యంత ఖరీదైన విదేశీ కారుతో ఘోర రోడ్డు ప్రమాదానికి కారణమై ఇద్దరి ప్రాణాలను బలి తీసుకున్నాడు. తప్పు చేసిన ఆ మైనర్ అబ్బాయిని చట్టం నుండి తప్పించడానికి ఆ ధనిక తండ్రి (రియల్ ఎస్టేట్ వ్యాపారి) తనకున్న రాజకీయ బలంతో పోలీసులను, వైద్యులను, న్యాయస్థానాన్ని ప్రభావితం చేశాడు. ప్రజలు ఉద్యమించడంతో ఇద్దరు పోలీసు అధికారులు, ఇద్దరు డాక్టర్లు, ఇద్దరు వైద్య సిబ్బంది, మైనర్‌లకు మద్యం అమ్మినందుకు వైన్ షాపు యజమాని అరెస్టయి జైల్లో వున్నారు. నేరస్థునికి త్వరపడి బెయిల్ ఇచ్చిన కోర్టు బెయిల్‌ను రద్దు చేసుకోవలసి వచ్చింది. ఇలాంటి సంఘటన ఒక్క పూణేకు మాత్రమే పరిమితమైంది కాదు. ఢిల్లీ, ముంబాయి, కలకత్తా, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ లాంటి మహా నగరాలతో మొదలు కొని పట్టణ తరహా మేజర్ పంచాయితీల వరకు విస్తరిస్తున్నాయి. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన మైనర్ పిల్లలు చేస్తున్నది కేవలం రోడ్డు ప్రమాదాలే కాదు. హత్యలు, అత్యాచారాలు, కిడ్నాప్‌లు, దొంగతనాలు, అనేక రూపాల్లో నేర చర్యలకు పాల్పడుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. ఇటీవల మన రాష్ట్రంలో ఇంటర్ చదువుతున్న అబ్బాయి తాను ప్రేమించిన అమ్మాయి తనను ప్రేమించలేదని గొంతు కోసిన సంఘటన సంచలనం కలిగించింది. కార్పొరేట్ జూనియర్ కాలేజీ హాస్టల్ క్యాంపస్‌లలో గంజాయి, మద్యం బాటిల్స్ లాంటివి బయటపడ్డాయి. అతి వేగంగా వాహనాలు నడపడం, ఎవరినీ ఖాతరు చేయకపోవడం లాంటి అనేక వికృత పోకడలు మైనర్ పిల్లల్లో పెరుగుతున్నాయి. అందరూ ఇలా వున్నారని కాదు. కొందరైనా ఎందుకు ఇలా వుండాలి? మంచి భవిష్యత్ ఉన్న పిల్లలు చిన్న వయసులోనే నేరస్థులుగా ఎందుకు మారాలి? వీటికి కుటుంబం, సమాజం, ప్రభుత్వాలు, వ్యవస్థలు సరైన పరిష్కారాలు చేపట్టకపోతే బాలనేరాలను అరికట్టలేము. దేశంలో మైనర్ పిల్లల్లో 40 లక్షల మంది గంజాయి, నల్లమందు, 30 లక్షల మంది మద్యం, మరో 72 లక్షల మంది వివిధ రకాల మత్తు పదార్థాలు, స్థానిక మద్యం తీసుకుంటున్నట్లు గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు నివేదించింది. ఈ లెక్కలు రిజిష్టర్ అయిన పోలీసు కేసుల ఆధారంగా నమోదైనవి. వాస్తవానికి ఈ సంఖ్య కోట్లలో వుండే అవకాశం వుంది. అత్యంత ప్రమాదకరమైన కొకైన్ లాంటి మత్తు మందులు కాలేజీలు, పాఠశాలల స్థాయిలో బయటపడుతున్న సంఘటనలు చూస్తున్నాము. సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. మత్తుమందుకు అలవాటు పడిన వారు ఎంతటి పాశవిక నేరాలకైనా తెగబడుతున్నారు. ఈ మత్తు పదార్థాలకు అలవాటుపడిన బాలలు చేస్తున్న నేరాలు 2001 నుండి 2021 నాటికి 74 శాతం పెరిగినట్లు జాతీయ నేర పరిశోధన (ఎన్‌సిఆర్‌బి) ప్రకటించింది. ఇంత పెద్ద స్థాయిలో నేరాల సంఖ్య పెరగడం తీవ్ర ఆందోళనకరం. మైనర్‌లు చేసిన నేరాలు కొన్ని దేశవ్యాప్తంగా సంచలనం కలిగించాయి. 2012 డిసెంబర్ 16న ఢిల్లీలో బస్సులో అమ్మాయిపై జరిగిన ఘోర అత్యాచార నేరస్థుల్లో ఇద్దరు మైనర్‌లు. 2019 నవంబర్‌లో హైద్రాబాద్‌లో డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్యలో ఒకరు మైనర్. ఈ సంఘటనలపై దేశవ్యాప్తంగా ప్రజాగ్రహం పెల్లుబికింది. కఠిన శిక్షలు వేసేందుకు చట్టాల్లో కొన్ని మార్పులు చేశారు. కానీ ఇలాంటి సంఘటనలు తగ్గకపోగా పెరుగుతూనే వున్నాయి. 2017-2019 మధ్య కాలంలో నేరాల్లో పాల్గొన్న బాల నేరస్థుల కేసుల సంఖ్యను ఆయా ప్రభుత్వాలు ప్రకటించాయి. తమిళనాడులో ఆ మూడేళ్లలో వరుసగా 2,376, 2,304, 2,686 కేసులు నమోదయ్యాయి. మధ్యప్రదేశ్‌లో 6,491, 5,880, 5,522. మహారాష్ట్రలో 6,026, 5,232, 5,189. కేసులు నమోదయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ తరహా నేరాలు పెరుగుతున్నాయి. ఈ నేరాలకు పాల్పడిన పిల్లల్లో అత్యధిక మంది మత్తు పదార్థాలకు, జల్సాలకు అలవాటు పడినవారే. ప్రపంచీకరణ విధానాల పేరుతో విదేశీ సంస్కృతిని దేశంలోకి దిగుమతి చేసుకున్నాము. అలవాట్లు, ఆలోచనల్లోను, కుటుంబ జీవితంలోను గణనీయమైన మార్పులు వచ్చాయి. వీటి ప్రభావం బాలల మీద ఎక్కువగా వుంటుంది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ వున్నప్పుడు పిల్లలకు చిన్నప్పటి నుండే కొన్ని పద్ధతులు కథలు, అనుభవాల రూపంలో పెద్దలు చెప్పేవారు. టి.వి, సెల్ వచ్చిన తర్వాత చెప్పేవారు లేరు, చెప్పిన వినేవారు లేరు. వ్యాపార ధోరణి పెరిగే కొద్దీ దురలవాట్లు కూడా ఫ్యాషన్‌గా మారిపోయాయి. మైనర్ పిల్లలు గంటల కొద్దీ టీ కేఫ్‌లో కూర్చోవడం, ప్రతి చిన్న సందర్భానికి మందు పార్టీలు, పబ్‌లకు, టూర్‌లకు వెళ్లడం పెరిగింది. ఇలాంటి వాటికి అవసరమైన డబ్బుల కోసం అనేక పద్ధతులకు తెగబడుతున్నారు. మైనర్ పిల్లల్లో పెరుగుతున్న వ్యసనాలు, దానివల్ల సమాజానికి కలిగే దుష్ఫలితాలు, నేరాల నుండి తమ పిల్లలను కాపాడుకునేందుకు తల్లిదండ్రులు చేస్తున్న వికృత సమర్థనలు, డబ్బుకు, రాజకీయ పలుకుబడికి లొంగుతూ వీటిని పరోక్షంగా ప్రోత్సహిస్తున్న పోలీసు, న్యాయ వ్యవస్థల్లో కొందరైనా తోడు కావడం పూణే సంఘటనలోనే కాదు అనేక సందర్భాల్లో చూస్తున్నాము. యుక్తవయసు రాకనే నేరాలకు పాల్పడే పిల్లలను జువైనల్ అంటారు. దీని అర్థం పెద్దలు చేసే విధంగానే వీరి నేరాలు వుంటాయి గానీ వయసులోనే మైనర్‌లు. చట్టబద్ధంగా బాల నేరస్థుడుగా ప్రకటించడానికి కనీస వయసు 14, గరిష్ఠ వయసు 18 సంవత్సరాలు వుండాలి. బాల నేరస్థుల్లో ఎక్కువ మంది 16-18 సంవత్సరాల మధ్య వయసు వున్నవారే. ఈ తరహా నేరాలకు పాల్పడుతున్న వారి ఆలోచనల్లో క్రమంగా తీవ్రమైనమార్పులు రావడం, వారి జీవనశైలి ఆకస్మికంగా మార్పులకు గురికావడం, సిగరెట్లతో మొదలైన వీరి దురలవాట్లు మత్తుపానీయాలు, గంజాయి, నల్లమందు, కొకైన్ లాంటి వాటికి బానిసలుగా మారడం, విచ్చలవిడిగా అశ్లీల చిత్రాలు, వీడియోలు చూడడం అనే సాధారణ లక్షణాలు వీరందరిలో వున్నట్లు వివిధ అధ్యయనాలు తెలుపుతున్నాయి. కుటుంబ సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఈ అవసరాలను తీర్చుకోవడానికి ఎంతటి నేరానికైన పాల్పడే మనస్తత్వం పెరగడం పిల్లల ఆలోచనలు, జీవిత విధానంలో వస్తున్న మార్పులు, అందుబాటులో వున్న మద్యం, సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్ లాంటి సాంకేతిక సదుపాయాలు, అశ్లీల వీడియోలు, చిత్రాలు, స్నేహితుల ప్రభావాలు ప్రధానంగా వుంటున్నాయి. బాలలు నేరస్థులుగా మారడంలో కుటుంబ పరిస్థితులు ప్రధాన కారణంగా వుంటున్నాయి. పేద కుటుంబాల్లో చదువు లేకపోవడం, ఆర్థిక పరిస్థితులే ఈ నేరాలకు కారణాలుగా ఇన్నాళ్లూ భావిస్తూ వచ్చారు. అయితే ఇటీవల వెలుగులోకి వచ్చిన కొన్ని కేసులలో ఎగువ మధ్యతరగతి, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన చదువుకున్న పిల్లలు వుంటున్నారు. తల్లిదండ్రులు తమ వృత్తిపరమైన ఒత్తిళ్ళ వల్ల పిల్లలతో ఎక్కువ సమయం గడపలేక పోతున్నారు. వున్న సమయంలో టి.వి, సెల్‌లు చూడడానికి ఎక్కువ సమయం ఇవ్వడం, పిల్లల్లో అలవాట్లలో, ఆలోచనల్లో వస్తున్న మార్పులను గమనించకపోవడం, వారు కోరిన వాటిని ఒకరికి తెలియకుండా మరొకరు ఏర్పాటు చేయడం, తమ పిల్లలు ఖరీదైన స్కూటర్లు, కార్లలో తిరగడం తమ హెూదాగా భావించే మనస్తత్వం తల్లిదండ్రుల్లో పెరగడం ఈ తరహా నేరాలకు కారణాలుగా వుంటున్నాయి. విలాసవంతమైన జీవితానికి, వ్యసనాలకు అలవాట్లు పడిన వారు అవి తీర్చుకోవడానికి ఇంట్లో అవకాశం లేకపోతే వీధుల్లో తీర్చుకుంటారు. చైన్ స్నాచింగ్‌లు, స్కూటర్‌ల దొంగతనాల కేసుల్లో ఇంటర్, ఇంజనీరింగ్ చదువుతున్న పిల్లలు పట్టుబడడం ఇందులో భాగమే. నేరానికి పాల్పడిన తమ పిల్లలను ఆ అలవాట్ల నుండి మార్చుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించడానికి బదులు స్నేహితులు, పరిస్థితులు కారణాలుగా చూపి తమ పిల్లలను సమర్థించుకుంటున్న తల్లిదండ్రులు వున్నారు. ఇలాంటి పిల్లలు ఒకటికి మించిన నేరాలకు పాల్పడతున్నట్లు నేటర పరిశోధనలు చెబుతున్నాయి. బాల నేరాలను అరికట్టడానికి ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి. కుటుంబ సభ్యులతో పాటు, పోలీసు వ్యవస్థ ఈ తరహా నేరాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. అందుకు అవసరమైన సిబ్బందిని నియమించాలి. మేధావులు, ప్రజాతంత్రవాదులు నేరం జరిగినప్పుడు స్పందించడం కాకుండా బాలల వికాసానికి అవసరమైన విజ్ఞాన, వినోద కార్యక్రమాలను ప్రోత్సహించాలి. బాలల భవితను కాపాడుకోవడంలోనే సమాజ భవిష్యత్ వుంది.

# బలమైన ప్రతిపక్ష ప్రయోజనాలు...



2024 పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు దారి చూపారు. ఎన్నికల ప్రచారం సమయంలో ఉపయోగించిన బై బై పదానికి ఇప్పుడు ప్రాధాన్యత ఏర్పడింది. చిత్రంగా కనిపించినా, నిజమే కదా అనిపిస్తుంది. తెలంగాణలో బై బై కేసీఆర్, ఆంధ్రలో బై బై జగన్, దేశంలో అనేక ప్రాంతాల్లో బై బై మోడీ అనే పదాలు రాహుల్ గాంధీ నోట పలు మార్లు వెలువడ్డాయి. ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే జరిగింది కూడా అదే. యాదృచ్ఛికంగా అయినా అదే నిజమైనట్లు కనపడుతుంది. ఈ ఎన్నికల్లో అయోధ్య పైన ఆశలు, ముస్లింలపై వ్యతిరేకత, రిజర్వేషన్ల రద్దు, రాజ్యాంగ సవరణ వంటి అంశాలు బీజేపీని ఇరకాటంలో పెట్టాయనడంలో ఎలాంటి సందేహం అవసరం లేదు. అందుకేనేమో, ఆ పార్టీకి సింగిల్ మెజారిటీతో అధికారం పొందే సూచనలు కనుమరుగయ్యాయి. అదానీ అంబానీలకు దేశ సంపదను కారు చౌకగా కట్టబెడుతున్నారనే ప్రచారం కూడా వ్యతిరేకతను పెంచింది. బలమైన ప్రతిపక్షం ఉండడం దేశానికి హితకరమేనని చెప్పాలి. అయోధ్యలో బీజేపీ ఓడిపోవడం, కాంగ్రెస్ అభ్యర్థి గెలవడంతో మతాన్ని అడ్డుపెట్టుకొని అధికారం సాధించుకుందాం అనే ఆలోచనకు గండి పడింది. రాజ్యాంగంలోని సమానత్వం, సెక్యులరిజం పదాలను తొలగిస్తామనే హామీని మెజారిటీ ప్రజలు వ్యతిరేకించారన్నది స్పష్టమైనది. పనిగట్టుకుని చేసిన ముస్లిం వ్యతిరేక ప్రచారం ఇండియా కూటమికి కలిసి వచ్చింది. వెరసి దేశంలో సంకీర్ణ పాలనకు తెర లేచిందనే చెప్పాలి. దక్షిణాదిలో బలహీనపడిన ప్రాంతీయ పార్టీల స్థానాలను, బీజేపీ కైవసం చేసుకోవడం జరిగింది. నిజానికి ఇది బీజేపీ బలం కాదన్నది నిర్వివాదాంశం. బీహార్‌లో నితీష్ కుమార్, ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబునాయుడు కేంద్రంలో ఏర్పడబోయే ప్రభుత్వాల్లో కీలక భూమిక పోషించే అవకాశం ఏర్పడింది. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడం, బలమైన ప్రతిపక్షం ఉండడం ప్రజలకు మేలు చేసే అంశాలే. కాకపోతే ఇది కొత్త పాలకులకు నిత్యం కత్తి మీద సాములా ఉంటుంది. ఆచితూచి నిర్ణయం తీసుకోవడం, అందరి అభిప్రాయాలను గౌరవించడం అవసరమవుతుంది. ఒక రకంగా ప్రజాస్వామ్యానికి కొంత ఊతం ఏర్పడుతుంది. ప్రజాస్వామ్యం పరిఢమిల్లాలని కోరుకున్న ప్రజల ఆకాంక్షకు ఈ ఎన్నికలు అద్దం పట్టాయనే చెప్పాలి. తాత్కాలికంగా జరగబోయే రాజకీయ పరిణామాలను పరిశీలించడమే తప్ప దేశ ప్రజల ముందు మరో ప్రత్యామ్నాయం ఏదీ లేదు. తెలంగాణ విషయానికొస్తే రాహుల్ గాంధీ ఇటీవల జరిపిన భారత్ జోడో యాత్రలో, వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల సందర్భంలో పౌర హక్కుల నేతలు, ఉద్యమ కారులు, బుద్ధి జీవులతో పలు అంశాలపై చర్చించారు. మరీ ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో పాలకుల నిరంకుశ విధానాలపై సమాలోచనలు చేసినట్లు తెలిసింది.

# బ్రేన్ ట్యూమర్ రోగ లక్షణాలు...!



'జర్మన్ మెదడు కణితి సంఘం' ప్రేరణతో 08 జూన్ 2000న ప్రారంభమైన ప్రతి ఏటా 'ప్రపంచ మెదడు కణితి దినం (వరల్డ్ బ్రేయిన్ ట్యూమర్ డే)' నిర్వహించబడుతున్నది. మెదడు కణితి రోగులకు అవగాహన కల్పించడంతో పాటు వారి కుటుంబాలకు సంఘీభావాన్ని ప్రకటించాల్సిన చక్కని సందర్భమిది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి రోజు 500లకు పైగా ప్రజలకు మెదడు కణితి సంబంధ కొత్త కేసులు బయట పడుతున్నాయి. పిల్లల్లో, ముఖ్యంగా బాలికల్లో మెదడు కణితి, కేంద్ర నాడీమండల కణితి సమస్యలు అధికంగా (పిల్లల కాన్సర్‌లో 26 శాతం) కనిపిస్తున్నాయి. మెదడు కణితి ముదిరి ప్రాణాంతక బ్రేయిన్ కాన్సర్‌గా కూడా మారవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్‌లో కూడా మెదడు కణితి కేసులు (లక్షలో 10 మందికి) అధికంగా బయట పడుతున్నాయి. భారత జాతీయ కాన్సర్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా మెదడు కణితి సమస్య నిర్మూలన, నిర్ధారణ పరీక్షల నిర్వహణ, తొలి దశలో గుర్తించడం, నిర్ధారణానంతర వైద్యం లాంటి అంశాల్లో దృష్టి కేంద్రీకరించడం జరుగుతున్నది. శరీరంలో ఏదైన ప్రదేశంలో ప్రయోజనం లేని కణజాలం అపరిమితంగా, నియంత్రించలేకుండా పెరగడాన్ని కాన్సర్ లేదా కణితి లేదా ట్యూమర్ అంటాం. మెదడులో కణజాలం అసాధారణంగా, అపరిమితంగా పెరగడాన్ని 'బ్రేయిన్ ట్యూమర్'గా పిలుస్తారు. మెదడు కణితుల్లో 'మాలిగ్నెంట్' మరియు 'బెనైన్' అనబడే రెండు రకాలు ఉంటాయి. మెదడు కణితి సమస్య ఏ వయస్సు వారికైనా రావచ్చు. కణితి పరిమాణం, రకం, సోకిన భాగాన్ని బట్టి వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నాయి. బాలల్లో మెడుల్లోబ్లాస్టోమా, గ్లియోమా, ఆస్ట్రోసైటోమ, బ్రేయిన్ స్టెమ్ గ్లియోమా అనబడే మెదడు కణితి రకాలు కనిపిస్తాయి.

# వేతనాల పెంచాలని నైజీరియా కార్మికుల నిరసనలు




అబుజా : వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ నైజీరియా కార్మికులు దేశవ్యాప్త సమ్మె చేపట్టారు. ఈ నిరసన కారణంగా విమాన రవాణా, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

ముఖ్యంగా దేశంలోని అతి ముఖ్యమైన ముర్తాలా మహమ్మద్ అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తిగా స్తంభించిపోయింది. దేశ ద్రవ్యోల్బణం మరియు ఆర్థిక సంక్షోభం జీవన వ్యయాన్ని పెంచాయి. కానీ కార్మికులకు వేతనాలు మాత్రం పాతాళానికి పడిపోతున్నాయి. ఈ సందర్భంలో దేశంలోని కార్మికులు జీవన సంక్షోభాలను ఎదుర్కోవటానికి కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. "మేము జీవన వేతనాన్ని డిమాండ్ చేస్తున్నాము" అని నైజీరియన్ లేబర్ కాంగ్రెస్ తెలిపింది. అంతేకాదు ప్రస్తుతం మన కార్మికులు ఆకలి చావులు అందుకుంటున్నారని లేబర్ కాంగ్రెస్ దేశ కార్మికుల పరిస్థితిని వివరించింది. ఈ వేతనంతో కార్మికులు బతకలేని పరిస్థితి నెలకొంది. జీవన స్థితిగతులను మెరుగుపరచాలని వేతనాలు పెంచాలని కోరుతూ కార్మికులు ఒక్కతాటిపైకి వచ్చి దేశవ్యాప్త సమ్మె చేపట్టారు. నైజీరియన్ లేబర్ కాంగ్రెస్ మరియు ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఈ పోరాటాన్ని సమన్వయం చేయడానికి నైజీరియా అంతటా కార్మికులను ఏకం చేశాయి. నైజీరియాలో కార్మికులకు ప్రస్తుత నెలవారీ వేతనం 30,000 నైరా (రూ. 1,693) మాత్రమే. దేశ ప్రభుత్వం రెండుసార్లు పెంచుతామని హామీ ఇచ్చినా ఇప్పటి వరకు నెరవేరలేదు. ఈ పరిస్థితిలో వేతనాలను రెట్టింపు చేయడం కూడా ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించడానికి సహాయపడదు. అందువల్ల నెలకు 4 లక్షల 94 వేల నైరా (రూ. 27,840) అందించాలనే డిమాండ్ తో రెండు యూనియన్ కాంగ్రెస్ లు పోరాడుతున్నాయి.

## ఒలింపిక్స్ పేరుతో పేదల గెంటివేత....



**పారిస్ :** వచ్చే నెల 26 నుంచి ఆగస్టు 11 వరకు జరిగే వేసవి ఒలింపిక్స్ కోసం పారిస్ సుందరీకరణలో భాగంగా నగరంలోని పేదల కొంపలను తొలగించి బయటకు తరిమేస్తుండడాన్ని మానవతావాద సంస్థ మెడిసన్ డుమాండే తీవ్రంగా వ్యతిరేకించింది. ఆ సంస్థ కో ఆర్డినేటర్ పాల్ అలౌజీ బుధవారం నాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ, గత 13 నెలల కాలంలో 12,545 కుటుంబాలను ఖాళీ చేయించారని విమర్శించారు. వీరికి 7 వేల గృహాలు అవసరం కాగా, ఇంతవరకు వెయ్యి మాత్రమే ప్రభుత్వం నిర్మించిందని అన్నారు. పేదలను అవాంఛనీయ వ్యక్తులుగా భావించి వారిని నగనరం నుండి తరిమేయడం దారుణమని అన్నారు. పారిస్ నగర సోషలిస్టు మేయర్ హిడాల్గో కూడా దీనిని తప్పుపట్టారు. అయితే, ఇది కేంద్ర ప్రభుత్వ నిర్ణయమని ఇందులో తాను జోక్యం చేసుకోలేనని అన్నారు. పారిస్ ఒలింపిక్స్భద్రతా ఏర్పాట్ల కోసం 32 కోట్ల యూరోలను ఖర్చు చేస్తున్నారు. 35వేల మంది దాకా భద్రతాసిబ్బందిని ఇందుకోసం ప్రత్యేకంగా మోహరించారు.

## మాజీ ఎంపీ ప్రజ్వల్‌కు లైంగిక సామర్థ్య పరీక్షలు



**న్యూఢిల్లీ :** లైంగిక దౌర్జన్యం కేసులో అరెస్ట్ అయిన హసన్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు లైంగిక సామర్థ్య పరీక్షలు చేయించేందుకు న్యాయస్థానం అనుమతించింది. దీంతో, ప్రత్యేక దర్యాప్తు బఅందం (సిట్) అధికారులు ఆయనకు బౌరింగ్ ఆసుపత్రిలో పరీక్షలు చేయించారు. మొత్తం మూడు పరీక్షలు చేయించినట్టు పోలీసులు తెలిపారు. అయితే, ప్రజ్వల్ విచారణకు సహకరించకపోవడంతో పోలీసులు ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు, కొందరు ప్రజ్వల్ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టుల ద్వారా విక్రయించు కునేందుకు ప్రయత్నిస్తున్నారని సిట్, పోలీసులు గుర్తించారు. పెన్ డ్రైవ్‌లు, ఇతర విధానాల్లో వీడియోలను పంచుకున్నా, విక్రయించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజ్వల్ సిట్ కస్టడీ నేటితో ముగియనుంది. దీంతో, అతడిని న్యాయస్థానం ముందు హాజరుపరుస్తామని సిట్ పేర్కొంది. మరోసారి తమకు కస్టడీ ఇప్పించాలని కోరతామని సిట్ అధికారులు పేర్కొన్నారు. ఇక లోక్‌సభ ఎన్నికల్లో అపజయంతో ప్రజ్వల్ రాజకీయ జీవితం దాదాపుగా ముగిసింది. మాజీ ప్రధాని దేవెగౌడ అండదండలతో చిన్న వయసులోనే ఎంపీ బాధ్యతలు చేపట్టిన ఆయన అశ్లీల వీడియోలు బయటపడటంతో ఈ ఎన్నికల్లో ఓడిపోయారు. అయితే, ప్రజ్వల్ విచారణకు సహకరించకపోవడంతో పోలీసులు ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు, కొందరు ప్రజ్వల్ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టుల ద్వారా విక్రయించుకు నేందుకు ప్రయత్నిస్తున్నారని సిట్, పోలీసులు గుర్తించారు.

## 6165 మంది ప్రాణాలను కాపాడిన కేరళ 'సైన్యం'

తిరువనంతపురం : సముద్రంలో మునిగిపోయే వేలాది మంది ప్రాణాలను కేరళ సైన్యం, కోస్ట్ గార్డ్ కాపాడుతోంది. ఒక సంవత్సరంలో తొమ్మిది తీరప్రాంత జిల్లాల నుండి 6165 మంది మత్స్యకారులను ఈ దళం రక్షించింది. 24 గంటల పనిచేసే దళ సభ్యులందరూ మత్స్యకారులే కావడం విశేషం. వరదల సమయంలో మత్స్యశాఖ నేతృత్వంలో మత్స్యకారులను కలుపుకొని ఈ దళాన్ని ఏర్పాటు చేశారు.

కార్మికులు సముద్రంలో చిక్కుకుపోయినట్లు గుర్తిస్తే మెరైన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, కోస్టల్ పోలీసులతో పాటు కోస్ట్‌గార్డు రంగంలోకి దిగి.. సముద్రంలో ఎంత దూరమైన ప్రయాణించి ఆపదలో ఉన్న వారిని కాపాడతారు. ఎలాంటి వాతావరణానైన తట్టుకుని నిలబడగలిగే ఆధునిక భద్రతా సౌకర్యాలతో కూడిన పడవలను వారు ఉపయోగిస్తారు. విజింజం, ముదలాపోజ్, నీండకర, అర్థుంకల్, తొట్టపల్లి, చెల్లానం, తోప్పుంపాడి, అజికోడ్, పొన్నాని, బేపూర్, కోయిలాంటి, చొంపల, చెరువత్తూరు తదితర ఓడరేవుల్లో ఈ




దళాలు పనిచేస్తోన్నాయి. 20 నుంచి 45 ఏళ్ల మధ్య వయసున్న కేరళ మత్స్యకారుల సంక్షేమ బోర్డులో సభ్యులుగా ఉన్న మత్స్యకారులను దళంలో నియమిస్తారు. వీరికి గోవా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వాటర్ స్పోర్ట్స్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. పవర్ బోట్ వాడకం, సముద్ర రక్షణలో శిక్షణ కూడా ఇస్తారు. డైరెక్టరేట్ ఆఫ్ ఫిషరీస్‌లోని మాస్టర్ కంట్రోల్ రూమ్ నుండి కార్యకలాపాలు సమన్వయం చేయబడతాయి.

## ఇప్పటివరకు చూడని బర్డ్ ఫ్లూతో వ్యక్తి మృతి




మెక్సికో : H5N2 అనే బర్డ్ ఫ్లూ వల్ల మెక్సికోలో ఒక వ్యక్తి మరణించాడని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) తెలిపింది. ఇప్పటి వరకు మానవునిలో ఈ లక్షణాలు చూడలేదని పేర్కొంది. మెక్సికోలోని పౌల్ట్రీలో H5N2 ఉన్నట్లు గుర్తించామని, అయితే అది మనిషికి ఎలా సోకిందో స్పష్టంగా తెలియదని పేర్కొంది. బర్డ్ ఫ్లూలో అనేక రకాలు ఉన్నాయి. యుఎస్ లోని పాడి ఆవు మందలకు సోకిన H5N1 ముగ్గురు వ్యవసాయ కార్మికులకు సోకడంతో వారిలో స్వల్ప లక్షణాలు గుర్తించాము. H5N2 అనేది అలాంటిది కాదని పేర్కొంది. మెక్సికో నగరంలో ఆసుపత్రిలో చేరిన 59 ఏళ్ల వ్యక్తి జ్వరం, శ్వాస ఆడకపోవడం, విరేచనాలు, వికారం వంటి వాటితో బాధపడుతూ ఏప్రిల్ 24న మరణించాడని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. మెక్సికో ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ మరణంపై స్పందిస్తూ వ్యక్తి నుండి వ్యక్తికి బర్డ్ ఫ్లూ వ్యాపించినట్లు ఎటువంటి ఆధారాలు లేవని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. మెక్సికోలోని మరణించిన వ్యక్తితో పరిచయం ఉన్న వ్యక్తులను పరీక్షించినప్పటికీ ఇప్పటివరకు మానవ కేసులు కనుగొనబడలేదని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది.

## పాశ్చాత్య దేశాలకు పుతిన్ హెచ్చరిక!



మాస్కో: ఉక్రెయిన్‌తో తాము చేస్తున్న యుద్ధంలో పాశ్చాత్య దేశాల జోక్యంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది అలాగే కొనసాగితే తమ మిత్రదేశాలను ఉ సిగొల్పుతామని పరోక్షంగా హెచ్చరించారు. జర్మనీ తమ ఆయుధాలను ఉక్రెయిన్‌తో ప్రయోగింపజేస్తోందని ఆరోపించారు. దీన్ని చాలా 'ప్రమాదకరమైన చర్య'గా అభివర్ణించారు. ఐదోసారి దేశ పాలనా పగ్గాలు చేపట్టిన తర్వాత బుధవారం పుతిన్ తొలిసారి అంతర్జాతీయ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.

## అంతరిక్ష వాసంలో ప్రపంచ రికార్డు....




మాస్కో : అంతరిక్షంలో ఎక్కువ రోజులు గడిపిన వ్యక్తిగా రష్యా వ్యోమగామి ఒలేగ్ కోనొనెంకో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. గతంలో 878 రోజులు గడిపిన గెన్నాడి పడల్కా రికార్డును ఒలేగ్ అధిగమించాడని రష్యా అంతరిక్ష సంస్థ తెలిపింది. కోనొనెంకో జూన్ 5న అంతరిక్షంలో మొత్తం 1,000 రోజులకు చేరుకుంటారని తెలిపింది.

సెప్టెంబర్ చివరి నాటికి అతను 1,110 రోజులను పూర్తి చేస్తాడని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. "నేను నాకిష్టమైన పనిని చేయడానికి అంతరిక్షంలోకి వెళతాను, రికార్డులు నెలకొల్పడానికి కాదు" అని కొనోనెంకో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుండి ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

## పుంజుకున్న 'ఇండియా' కూటమి

18వ లోక్‌సభకు జరిగిన ఈ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 64.2 కోట్ల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని చరిత్ర సృష్టించారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశంలో జరిగిన ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందోనని ప్రపంచం మొత్తం ఎదురుచూసింది. సుదీర్ఘంగా 81 రోజులు సాగిన ఈ ఎన్నికల ప్రక్రియ, కేంద్రంలో మళ్లీ కమల వికాసమా లేక హస్తవాసియా అనే ఉత్కంఠ నిన్నటితో తెరపడింది. ఈ ఎన్నికల్లో ఓటర్లు చారిత్రాత్మక తీర్పునిచ్చారు. భారతదేశ ప్రజలు చైతన్యస్ఫూర్తినీ తమ ప్రజా తీర్పు ద్వారా రుజువుచేసారు. అబ్ కి బార్ చార్ సవ్ పార్ అనే నినాదంతో మూడోసారి అత్యధిక మెజార్టీతో అధికారంలోకి రావాలనుకున్న ఎన్‌డీఏ కూటమికి ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగిలింది. వారు ఊహించిన ఫలితాలు రాలేదు. గత పదేండ్ల కాలంలో మోడీ నేతృత్వంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరుగుదల వంటి అంశాలు ప్రజల్లో బీజేపీపై నమ్మకం తగ్గేలా చేసాయి. కులం, మతం పేరుతో ప్రజలను చీల్చి ఎన్నికల్లో లబ్ధి పొందాలని కలలు కన్న కమలనాథుల కలలు కల్లలు అయ్యాయి. చార్ సవ్ పార్ లక్ష్యానికి దూరమైంది. అయోధ్య రాముడిని ఎన్నికల్లో వాడుకొని లబ్ధి పొందాలని భావించినా కూడా ఆశించిన స్థాయిలో లబ్ధి పొందలేదు. ఈ ఎన్నికల ఫలితాల ద్వారా నైనా రాజకీయ పార్టీల వైఖరిలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యాలుగా పాలకులు పనిచేయాలని రాజకీయంగా లబ్ధికి కులమతాలను వాడుకోకూడదని వారికి అర్థం కావాలి. ప్రతిపక్ష ఇండియా కూటమి మోడీ ప్రభుత్వానికి వ్యతిరేక ప్రజా ఉద్యమంలో ప్రజలను చైతన్య పరచడంలో కొంతవరకు సఫలం అయిందని చెప్పవచ్చు. మోడీ 3.0 మళ్లి అధికారంలోకి వస్తే రాజ్యాంగం మారుస్తారనే అంశం ప్రజల్లోకి బాగా వెళ్లి బీజేపీ ఓటు బ్యాంకుకి గండి కొట్టింది. దేశంలో ఏ రాజకీయ పార్టీ దూద్ కా దులా కాదని గ్రహించిన ప్రజలు దేశ భవిష్యత్తు కోసం చారిత్రాత్మక తీర్పుని ఇవ్వడం ద్వారా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ జరిగినట్టుగా మనం భావించవచ్చు. ప్రతిపక్షానికి కావలసినంత బలాన్ని ఇచ్చారు. విధానపర నిర్ణయాలలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. ఎగ్జిట్ పోల్‌లో వచ్చిన ఫలితాలే ఎగ్జాక్ట్ పోల్‌లో వస్తాయని భావించిన భారతీయ స్టాక్ మార్కెట్లు ఆశించిన రీతిలో ఫలితాలు రాకపోవడంతో కుప్పకూలాయి. లక్షల కోట్ల సంపద ఒక్కరోజులో ఆవిరైపోయింది. సామాన్య మదుపరులు చాలా నష్టపోయారు. మోడీ 3.0కి పూర్తిస్థాయి మెజారిటీ రాకపోవడంతో ఆర్థిక సంస్కరణలు, ప్రాధాన్యాలు కొనసాగించడంలో ఇబ్బందులు ఎదురవుతాయని స్టాక్ మార్కెట్లు భావించాయి. ఈసారి ఎన్నికల్లో సోషల్ మీడియా ప్రభావం ముఖ్యంగా యూట్యూబర్లు ధృవ్ రాతి, రావిష్ కుమార్ వంటి వారు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచడంలో కీలకమైన పాత్ర పోషించారు. కేవలం ధ్రువ్ రాతి వీడియోలను 69 కోట్ల మంది ప్రజలు వీక్షించారంటే వారి ప్రభావాన్ని మనం అర్థం చేసుకోవచ్చు. ఉత్తర భారతదేశంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రొజెక్టర్లు పెట్టి మరి ఈ వీడియోలను ప్రజలు వీక్షించారు. వీరి ద్వారా దాదాపుగా 20%-25% ఓటర్లు ప్రభావితం అయ్యారని ఒక అంచనా. మరోవైపు ప్రపంచంలోనే అత్యధికంగా సోషల్ మీడియా వినియోగం ఉన్న బీజేపీ పార్టీ తనకు అనుకూల మీడియా ద్వారా అత్యధికంగా ప్రచారం చేసింది. కానీ బీజేపీ అనుబంధ సోషల్ మీడియా వీక్షకులు ధ్రువ్ రాతి వంటి వారితో పోల్చుకుంటే చాలా తక్కువగా ఉ న్నారు. ఉత్తర భారత దేశంలో బీజేపీ ప్రాభవం తగ్గుతూ ఉ ంటే.. దానికి భిన్నంగా దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ కూటమికి ప్రజలు పట్టంకట్టారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో కమల వికాసం జరిగింది. ఆరు నెలల కింద జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభావం ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కొంతవరకు తగ్గింది. ఈ ఫలితాలను పరిశీలిస్తే.. ఆరు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీపై కాస్తా వ్యతిరేకత ఏర్పడిందని, ప్రజలు వారి పాలనపై 50% మాత్రమే సంతృప్తితో ఉన్నారని మనకు అవగతం అవుతుంది. కాంగ్రెస్ పార్టీపై ఏర్పడిన వ్యతిరేకత, మోడీ మానియా, బీఆర్ఎస్ ఓటు బ్యాంక్‌లు బీజేపీ వైపు టర్న్ అవుట్ అయినట్టుగా ఎన్నికల ఫలితాలను చూస్తే మనకు అర్థమవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ తన ఓటు బ్యాంకుని గణనీయంగా పెంచుకోగలిగింది. ఈ ఆరు నెలల కాలంలో బీఆర్ఎస్‌పై ప్రజల్లో వ్యతిరేకత పెంచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా సఫలమైంది. కాళేశ్వరం ప్రాజెక్ట్, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలు విస్తృత స్థాయిలో ప్రజల్లో చర్చించడం ద్వారా బీఆర్ఎస్ నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లెలా చేసింది. దాని ఫలితమే బీఆర్ఎస్‌కి ఓట్ షేరింగ్ పడిపోవడానికి కారణమైంది. పాలకులు ప్రజా అభీష్టం మేరకు పని చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని, నియంతృత్వ పోకడలను ప్రజలు సహించరని.. మొన్నటి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నేటి పార్లమెంట్, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేసాయి. ఈ ఎన్నికల ఫలితాల ద్వారా నైనా రాజకీయ పార్టీల వైఖరిలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యాలుగా పాలకులు పనిచేయాలని రాజకీయంగా లబ్ధికి కులమతాలను వాడుకోకూడదని వారికి అర్థం కావాలి. అధికార, అర్ధబలాలే కాకుండా ప్రజాబలం ఉంటేనే ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల మనగడ సాధ్యమవుతుంది. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగే విధంగా పాలకులు నిర్ణయాలు తీసుకుని, ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందిస్తూ నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ, కార్మికుల కర్షకుల సంక్షేమానికి పాటుపడుతూ, మహిళా సాధికారత సాధిస్తూ, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి కృషి చేస్తారని ఆశిద్దాం.

# షుగర్ పేషెంట్స్.. వర్షాకాలంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!



వర్షాకాలంలో మధుమేహ వ్యాధిగ్రస్తుల ఆరోగ్య స్థితి భిన్నంగా ఉంటుంది. తరచుగా షుగర్ లెవల్స్ నియంత్రణ కోల్పోవడం సాధారణం. కాబట్టి ఈ చిట్కాలు చాలా అవసరం. మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం సరికాదు. ముఖ్యంగా వర్షాకాలంలో రక్తంలో చక్కెర స్థాయి హెచ్చుతగ్గులకు లోనవుతుంది. అందువల్ల ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని ప్రభావితం చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిని మెరుగ్గా నిర్వహించడం కోసం, మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా షుగర్ టెస్టులు చేయించుకుంటూ ఉండాలి. ఆహారం, జీవనశైలిలో మార్పులు చేయడంతోపాటు వైద్యుల సలహా మేరకు మందులు తీసుకోవడం చాలా అవసరం. వర్షాకాలం అయినప్పటికీ మీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుకోవాలని గుర్తుంచుకోండి. ఈ సీజన్ లో కూడా మీ శరీరం నీటి శాతాన్ని కోల్పోతుంది. అందువల్ల పిల్లలు, పెద్దలు కూడా తరచుగా నీళ్ల తాగడం, ఆరోగ్యకరమైన జ్యూస్‌లను తీసుకోవడం చాలా ముఖ్యం. వర్షాకాలంలోనూ భూమిలోంచి వచ్చే వేడి కారణంగా విపరీతమైన చెమట వస్తుంది. ఇది శరీరంలో నీటి శాతాన్ని తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిని ప్రభావితం చేస్తుంది. కాబట్టి ఎక్కువ మొత్తంలో నీరు తాగడం వల్ల ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. చక్కెర,తీపి పానీయాలకు దూరంగా ఉండండి. బదులుగా, హెర్బల్ టీ, మంచినీరు, ఆపై స్వయంగా తయారుచేసిన పండ్ల రసం మొదలైనవి తాగండి. వర్షాకాలంలో మనం సాధారణంగా నూనెలో వేయించిన పదార్థాలు, చక్కెర శాతం ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తినడానికి ఇష్టపడతాము. కానీ మధుమేహం ఉన్నవారికి ఈ ఆహారం సరైనది కాదు. కాబట్టి సమతుల్య ఆహారం తీసుకోవడం చాలా అవసరం. తాజా పండ్లు, కూరగాయలతో సహా తృణధాన్యాలు, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉండే ఆహారాన్ని తినండి. తక్కువ తీపి సూచిక కలిగిన పండ్లను తీసుకోవడం రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడుతుంది. అలాగే, స్ట్రీట్‌ఫుడ్స్, అనారోగ్యకరమైన స్నాక్స్ వినియోగాన్ని తగ్గించండి. వీలైనంత వరకు ఇంట్లో వండిన ఆహారాన్ని తినడం వల్ల ఫుడ్ ద్వారా వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు.

## ఈ నీరు అమృతం కన్నా ఎక్కువ......



మెంతుల్లో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. వాస్తవానికి మెంతులను వంటకే కాదు ఔషధంగా కూడా ప్రాచీన కాలం నుంచి ఉపయోగిస్తున్నారు. మెంతులు చేదుగా ఉన్నా ఆరోగ్యానికి చాలా మంచిది. మెంతుల్లో వివిధ రకాల పోషకాలు, ఖనిజాలను కలిగి ఉంటాయి. మెంతి గింజలను నీటిలో నానబెట్టి తాగడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కావున ప్రజలు ఏ సమస్యలు ఉన్నప్పుడు తాగాలి..? ఎప్పుడు తాగాలి అనే వివరాలను తెలుసుకోవాలని సూచిస్తున్నారు. మెంతులను నానబెట్టి ఆ నీటిని ఉదయాన్నే తాగితే అనేక రకాల అనారోగ్యాలు నయమవుతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.. ఇది అజీర్ణం, ఉబ్బరం, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. ఇంకా మెంతి నీరు ఆకలిని తగ్గిస్తుంది. జీవక్రియను పెంచుతుంది.. కొవ్వు నిల్వను తగ్గిస్తుంది. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది.. మొత్తం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అయితే.. ఉదయాన్నే తాగితే చాలా మంచిదని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఖాళీ కడుపుతో మెంతి నీరు త్రాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు.. ఇంకా బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. తాగిన తర్వాత కడుపు నిండినట్లు అనిపించడం వల్ల ఎక్కువ ఆహారం తినలేరు. అలాగే అధిక కేలరీల తీసుకోవడం తగ్గించడం ద్వారా బరువు నిర్వహణలో సహాయపడుతుంది. మెంతి నీరు వీటన్నింటితో పాటు రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది.


వాపును తగ్గిస్తుంది. ఇన్‌ఫెక్షన్‌ల బారిన పడకుండా శరీరాన్ని రక్షిస్తుంది. ఇది పీరియడ్స్ నొప్పిని కూడా తగ్గిస్తుంది. ఇంకా రుతు తిమ్మిరి, ఉబ్బరం వంటి లక్షణాలను తగ్గించడంలో ప్రయోజనకరమైన లక్షణాలను కలిగి ఉంది. అలాగే మెంతులను నానబెట్టి తలకు పట్టించడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం ద్వారా చుండ్రు సమస్యకు కూడా చెక్ పెట్టవచ్చు..

## రోజుకి ఒక ఖర్జూరం తింటే ఇన్ని లాభాలా..?



వర్షాకాలంలో రోగనిరోధక శక్తిని బలంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. దీని వలన మీరు సీజనల్ వ్యాధుల నుండి రక్షించబడతారు. రోగనిరోధక శక్తిని పెంచడానికి, మీరు మీ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వర్షాకాలంలో కూడా డ్రై ఫ్రూట్స్ తినడం మంచిది. వీటివల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. వానకాలంలో ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి ప్రజలు తమ డైట్‌లో వివిధ రకాల ఆహారాలను చేర్చుకుంటారు. అలాంటి ఆహారాల్లో ఖర్జూరం కూడా ఒకటి. వర్షాకాలం, చలికాలంలో దీన్ని తినడం వల్ల అనేక సమస్యలను దూరం చేసుకోవచ్చు. దీని స్వభావం వేడిగా ఉంటుంది. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో సహాయపడుతుంది. రోజులో ఒక ఖర్జూరాన్ని తినడం వల్ల కలిగే లాభాలు బోలేడు. ఆలస్యం చేయకుండా ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం. ఖర్జూరాలు చిన్నవిగా కనిపించినప్పటికీ, వీటిలో పుష్కలమైన పోషకాలు ఉంటాయి. ఇందులో ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి6, కె పుష్కలంగా ఉన్నాయి. ఖర్జూరం నోటికి రుచిని ఇస్తుంది. అంతే కాదు ఇందులో చాలా మంచి ఫీచర్లు కూడా ఉన్నాయి. కాబట్టి వీటిని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం మంచిది. ఖర్జూరంలోని మంచి పోషకాలు శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఇందులోని గ్లూకోజ్ శరీరానికి మేలు చేసే ఎన్నో మంచి గుణాలను కలిగి ఉంటుంది. ఒక ఖర్జూరం శరీరం శక్తి స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది ఖర్జూరంలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మెరుగైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. మంచి ప్రేగు కదలికను ప్రోత్సహించడం ద్వారా ఖర్జూరాలు మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ఖర్జూరాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కూడా సహాయపడుతుంది. వీటిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఖర్జూరాలు రక్తంలోని చక్కెర స్థాయిలను కూడా అదుపులో ఉంచుతాయి. ఇది సహజమైన తీపిని కలిగి ఉన్నందున, రక్తంలో చక్కెర స్థాయి నెమ్మదిగా, స్థిరంగా పెరుగుతుంది. ఖర్జూరంలో ఉండే పీచు, ఇతర పోషకాలు చాలా ఎక్కువ సమయం పాటు కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తుంది. ఇది మొత్తం కేలరీలు తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది బరువు నియంత్రణలో కూడా సహాయపడుతుంది. ఖర్జూరం విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్ల మంచి వనరులు. ఇవి మెదడు పనితీరుకు తోడ్పడతాయి. ఖర్జూరంలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. బలమైన, ఆరోగ్యకరమైన ఎముకలకు ఇవన్నీ చాలా అవసరం. కాబట్టి, మీ రోజువారీ ఆహారంలో ఖర్జూరాన్ని చేర్చుకోవడం మంచిది. ఖర్జూరం తినడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయి సులభంగా పెరుగుతుంది. హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నవారు ఖర్జూరం తినమని వైద్యులు సూచిస్తున్నారు. ఖర్జూరాన్ని తీసుకోవడం వల్ల తక్షణ బలం లభిస్తుంది. బలహీనత, నీరసంగా ఉండేవారు ప్రతిరోజూ కనీసం 3–4 ఖర్జూరాలు తినాలి.

## ఆరోగ్యానికి మంచిది కదా అని తెగ లాగించేస్తున్నారా?




బరువు తగ్గడానికి చియా విత్తనాలు చేసే మేలు అంతాఇంతా కాదు. పోషకాహార నిపుణులు కూడా ఈ గింజలను నీటిలో నానబెట్టుకుని తాగాలని సిఫార్సు చేస్తున్నారు. కానీ చియా సీడ్స్ తిన్న తర్వాత శరీరంలో అనేక సమస్యలు తలెత్తుతాయట. ఆరోగ్యానికి మేలు చేస్తాయి కదా అని అతిగా తీసుకుంటే అనర్థాలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చియా గింజల్లో ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. వీటిని తీసుకుంటే బరువు తగ్గడమే కాకుండా, కొలెస్ట్రాల్, రక్తపోటును అదుపులో ఉంచుతుంది. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. అయితే చియా విత్తనాలు అందరికీ మంచిది కాదు. చియా విత్తనాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల జీర్ణక్రియకు ఇబ్బంది కలుగుతుంది. చియా గింజల్లో ఉండే అధిక ఫైబర్ పొట్ట సమస్యలను పెంచుతుంది. అజీర్ణం, గ్యాస్, అపానవాయువు తలెత్తవచ్చు. మీకు ఏదైనా అలెర్జీ సమస్య ఉంటే, చియా విత్తనాలను తినకపోవడమే మంచిది. చియా సీడ్ కొన్నిసార్లు అతిసారం, వాంతులు, దురద వంటి ప్రతిచర్యలకు కారణమవుతుంది. అందువల్ల ఈ సమస్యలున్నవారు చియా విత్తనాలను తినకపోవడమే మంచిది. చియా విత్తనాలలో ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్ అని పిలువబడే ఒమేగా-3 కొవ్వు ఆమ్లం ఉంటుంది. ఇది మొత్తం ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అంతేకాదు ఇవి ప్రోస్టేట్ క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా పెంచుతాయట. కాబట్టి చియా సీడ్స్ ఎక్కువగా తినకండి. చియా గింజల్లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు రక్తాన్ని పల్చగా మార్చడంలో సహాయపడతాయి. దీంతో శరీరంలో ఏ భాగంలోనైనా గాయం అయితే రక్తస్రావం ఆగదు. అందుకే చియా విత్తనాలకు దూరంగా ఉండాలి. తక్కువ రక్తపోటు ఉన్నవారు కూడా ఈ చియా విత్తనాలకు దూరంగా ఉండాలి. ఇవి ఎప్పుడైనా బీపీ తగ్గించగలవు. చియా విత్తనాలు బరువు తగ్గడానికి గ్రేట్‌గా పనిచేస్తాయి. కానీ చియా సీడ్స్ సరైనరీతిలో తినకపోతే బరువు తగ్గడానికి బదులుగా బరువు పెరగడం మొదలవుతుంది. 2 టీస్పూన్ల చియా గింజల్లో దాదాపు 138 కేలరీలు ఉంటాయట.

## ప్రతిరోజూ ఒక చెంచా దేశీ నెయ్యి తింటే....



ప్రతి ఇంట్లోని పెద్దల నోటి నుండి దేశీ నెయ్యి తినడం గురించి మీరు వినే ఉంటారు. మన ఆరోగ్యానికి మేలు చేసే నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వు ఉంటుంది. ఇది శరీరానికి బలాన్ని ఇవ్వడమే కాకుండా, అనేక ప్రయోజనాలను అందించి, వ్యాధుల నుండి కాపాడుతుంది. నెయ్యి తీసుకోవడం వల్ల మీ జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉంటుంది. అంతే కాకుండా చర్మానికి మేలు చేస్తుంది. నెయ్యిలో విటమిన్ ఎ, విటమిన్ ఇ, విటమిన్ కె పుష్కలంగా ఉన్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ తప్పక తినాలి. ఆహారంలో నెయ్యిని చేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: నెయ్యి తీసుకోవడం వల్ల కడుపు ఆరోగ్యంగా ఉంచుతుంది. ఎందుకంటే ఇందులో అవసరమైన పోషకాలు, ప్రోబయోటిక్స్ ఉన్నాయి. ఇవి కడుపులో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తాయి. నెయ్యి ఆరోగ్యకరమైన కాలేయం, సమతుల్య హార్మోన్లు, సంతానోత్పత్తికి అవసరమైన విటమిన్లు A, E మూలం. రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది: నెయ్యిలో బ్యూట్రిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో వ్యాధులతో పోరాడడానికి కణాలను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది: నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వు ఉంటుంది. ఇది శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. నెయ్యి ఇతర రకాల కొవ్వుల వలె గుండె జబ్బులను కలిగించదు. నెయ్యిలో బ్యూట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది క్యాన్సర్ నిరోధక భాగం. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా చేస్తాయి. చర్మాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది: నెయ్యి కూడా చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. ఎందుకంటే ఇది చర్మానికి పోషణనిస్తుంది. హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. నెయ్యిలో ఉండే పోషకాలు చర్మాన్ని బిగుతుగా ఉంచుతాయి. వయస్సు సంకేతాలను తగ్గిస్తాయి. జుట్టు కోసం: ఎందుకంటే నెయ్యిలో జుట్టుకు గ్రేట్ గా సహాయపడే విటమిన్ ఇ ఉంటుంది. ఇది లోపలి నుండి జుట్టును బలపరుస్తుంది. పోషణను అందిస్తుంది. జుట్టు దృఢంగా ఉండేందుకు చాలా మంది నెయ్యిని కూడా జుట్టుకు రాసుకుంటారు. అయితే దీన్ని రోజూ తీసుకుంటే బలమైన జుట్టును పొందవచ్చంటున్నారు నిపుణులు. నెయ్యి తీసుకోవడం వల్ల మీ జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉంటుంది. అంతే కాకుండా చర్మానికి మేలు చేస్తుంది. నెయ్యిలో విటమిన్ ఎ, విటమిన్ ఇ, విటమిన్ కె పుష్కలంగా ఉన్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ తప్పక తినాలి. ఆహారంలో నెయ్యిని చేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం.

## వాడిన నూనెను మళ్లీ మళ్లీ వాడుతున్నారా?



సాధారణంగా మనం వంట చేసేటప్పుడు గానీ, బజ్జీలు, పూరీలు, ఇతర వాడియాలు గోలించిన తర్వాత కొంత ఆయిల్ మిగిలిపోతుంటుంది. ఆ ఆయిల్‌ను చాలా మంది మరో వంటల్లోగానే, ఇతర వాటిల్లో ఉపయోగిస్తుంటారు. మిగిలిపోయిన నూనె పూర్తిగా అయిపోయే వరకు మనం వాడటం తరచుగా జరుగుతుంది. కానీ అది మీకు హానికరం. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఇటీవల విడుదల చేసిన మార్గదర్శకాలలో కూరగాయల నూనె లేదా ఏదైనా రకమైన నూనెను 'పదే పదే వేడి చేయడం' పట్ల జాగ్రత్త వహించాలని సూచించింది. కూరగాయల నూనెలను పదేపదే వేడి చేయడం వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని పెంచే విషపూరిత సమ్మేళనాలు ఉత్పత్తి అవుతాయని వైద్య పరిశోధనా సంస్థ తెలిపింది. మునుపటి అధ్యయనాలు కూడా వంట నూనెను మళ్లీ వేడి చేయడం వల్ల టాక్సిన్స్ విడుదల అవుతాయని తెలిపాయి. అలాగే దీని వల్ల శరీరంలో ఫ్రీ రాడికల్స్ పెరుగుతాయి. ఇది వాపు, వివిధ దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తుంది. ఐసీఎంఆర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్‌తో కలిసి, వివిధ వయసుల వారికి మెరుగైన ఆహార ఎంపికలు చేయడంలో సహాయపడటానికి 17 కొత్త ఆహార మార్గదర్శకాలను విడుదల చేసింది. మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, అన్ని రకాల పోషకాహార లోపాలను నివారించడానికి భారతీయులకు ఆరోగ్యకరమైన ఆహార ఎంపికల కోసం సిఫార్సులను అందించడం మార్గదర్శకాల లక్ష్యం. నివేదికల ప్రకారం, కూరగాయల నూనెలను పదేపదే వేడి చేయడం ద్వారా క్యాన్సర్, గుండె జబ్బులకు ఆహ్వానించినట్లేనని నిపుణులు సూచిస్తున్నారు. పదేపదే వేడి చేయడం వల్ల హానికరమైన/విషపూరితమైన సమ్మేళనాలు ఏర్పడతాయి. అలాగే గుండె జబ్బులు, క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. అధిక ఉష్ణోగ్రతల వద్ద నూనెలో ఉండే కొన్ని కొవ్వులు ట్రాన్స్ ఫ్యాట్స్‌గా మారుతాయి. ట్రాన్స్ ఫ్యాట్స్ గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచే హానికరమైన కొవ్వులు. నూనెలను తిరిగి వాడినప్పుడు ట్రాన్స్ ఫ్యాట్ పరిమాణం పెరుగుతుంది. కూరగాయలు వంటి వాటిని తయారు చేసేందుకు ఈ నూనెను ఉపయోగించవచ్చని ఐసీఎంఆర్ తెలిపింది. అయితే సాధారణంగా నూనెలో వేయించిన తర్వాత ఆ నూనెను మళ్లీ వేయించడానికి ఉపయోగించకూడదు. అదనంగా వేయించిన తర్వాత మిగిలిన నూనెను ఒకటి లేదా రెండు రోజులలోపు తీసుకోవాలని ఇన్స్టిట్యూట్ సూచించింది.








## మంచు విష్ణు 'కన్నప్ప' టీజర్ రిలీజ్ డేట్ ఫిక్స్

మంచు విష్ణు హీరోగా వస్తున్న తాజా చిత్రం 'కన్నప్ప'. మోహన్ బాబు నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అత్యంత భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా టీజర్ అప్‌డేట్‌ను ఇచ్చింది. ఈ సినిమా టీజర్‌ను జూన్ 14న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. విష్ణు టైటిల్ రోల్ పోషిస్తున్న కన్నప్పలో మోహన్‌బాబు, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్ ఇతర నటీనటులు కీ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూరుస్తున్నారు. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే సమకూరుస్తున్నారు.

# షారుఖ్‌ను బీట్ చేయబోతున్న యష్...

## రామాయణ్ కోసం రికార్డు స్థాయిలో పారితోషికం.?

యానిమల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ రామాయణం. భారతీయ ఇతిహాసం ఆధారంగా రానున్న ఈ సినిమాకు దంగల్ ఫేమ్ నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, శాండల్‌వుడ్ స్టార్ యష్ రావణుడిగా నటించనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్ సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమా కోసం స్టార్ హీరో యష్ రికార్డు స్థాయిలో రెమ్యునరేషన్ అందుకోబోతున్నట్లు తెలుస్తుంది. తాజా సమాచారం ప్రకారం. ఈ సినిమాకు యశ్ ఏకంగా రూ. 200 కోట్ల పారితోషికం తీసుకుంటున్నాడని తెలుస్తుంది. దీనికి చిత్రబృందం కూడా ఒకే చెప్పినట్లు టాక్. అయితే ఈ సినిమాకు తీసుకోబోతున్న రెమ్యునరేషన్‌తో యశ్ బాలీవుడ్‌లోనే అత్యధిక పారితోషికం అందుకున్న హీరోగా రికార్డులకెక్కబోతున్నాడు. అంతకుముందు పఠాన్ సినిమాకు షారుక్ రూ.120 కోట్ల రెమ్యునరేషన్ అందుకున్నాడు.



## ఓటీటీలోకి వచ్చేసిన సత్యం రాజేశ్ క్రైమ్ థ్రిల్లర్ 'టెనంట్'

గతేడాది 'మా ఊరి పొలిమేర' 2 సినిమాతో సూపర్ హిట్ అందుకున్నాడు టాలీవుడ్ నటుడు సత్యం రాజేశ్. ఈ సినిమా అనంతరం ఆయన ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం టెనంట్ ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రానికి వై.యుగంధర్ దర్శకత్వం వహించాడు. ఏప్రిల్ 19నన థియేటర్లలో విడుదలై మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది ఈ చిత్రం. తాజాగా ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. ఈ చిత్రాన్ని మహాతేజ క్రియేషన్స్ బ్యానర్ పై మోగుళ్ళ చంద్రశేఖర్ రెడ్డి నిర్మించారు. రవీందర్ రెడ్డి .ఎన్ సహా నిర్మాత. మేఘా చౌదరి, చందన పయావుల, భరత్ కాంత్ ఇతర కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి సాహిత్య సాగర్ సంగీతం అందించారు. కథ విషయానికి వస్తే.. గౌతమ్ (సత్యం రాజేష్), రిషి (భరత్ కాంత్) ఇద్దరి పక్కపక్క టెనెంట్స్ జీవితంలో జరిగే కథ. గౌతమ్ తన మరదలు సంధ్య (మేఘ చౌదరి) ని కొత్తగా పెళ్లి చేసుకొని తన ఫ్లాట్ కి తీసుకు వస్తాడు. ఇక రిషి ప్రేమించిన అమ్మాయి శ్రావణి (చందన పయావుల).. ఇంటిలో వాళ్ళు తనకి పెళ్లి సంబంధాలు చూస్తున్నారని, హైదరాబాద్ రిషి ఫ్లాట్ కి పారిపోయి వచ్చేస్తుంది. ఈ క్రమంలోనే అనుకోకుండా గౌతమ్ భార్య సంధ్య చనిపోతుంది. కొద్ది రోజులకు రిషి, శ్రావణి బిల్డింగ్ పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటారు. అసలు సంధ్య ఎందుకు చనిపోయింది రిషి ఎలా ప్రమాదానికి గురయ్యాడు..? అసలు శ్రావణి ఏమైంది..? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



# రెండో స్థానానికి పడిపోయిన అంబానీ..



నంబర వన్ స్థానానికి ఎప్పుడు ప్రత్యేక గుర్తింపు, గౌరవం ఉంటుంది. దాన్ని సాధించడానికి అన్ని రంగాలలో పోటీ పడతారు. చదువుకునే సమయంలో పాఠశాలల స్థాయిలో మొదలైన నంబర్ వన్ రేస్ జీవితాంతం అనేక విధాలుగా పరుగులు పెట్టిస్తుంది. చదువు, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు ఇలా ప్రతి చోటా నేనున్నానంటూ గుర్తు చేస్తుంది. ఏ ఒక్కరి దగ్గరా స్థిరంగా ఉండని దీని కోసం పోటీ మాత్రం ఓ రేంజ్ లో ఉంటుంది. మన దేశంలో అత్యంత సంపన్న వ్యక్తి ఎవరంటే సాధారణంగా రిలయన్స్ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) చైర్మన్ ముఖేష్ అంబానీ పేరు గుర్తుకువస్తుంది. ఈయనే దేశంలో నంబర్ వన్ ధనవంతుడు అని ప్రజలు భావిస్తారు. కానీ ఇప్పుడు ముఖేష్ అంబానీ రెండో స్థానానికి పడిపోయారు. ఆయన స్థానంలో దేశంలో అత్యంత సంపన్న వ్యక్తిగా ప్రముఖ వ్యాపార వేత్త గౌతమ్ అదానీ నిలిచారు. మన దేశంతో పాటు ఆసియాలోనే అత్యంత సంపన్నుడిగా అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు, చైర్మన్ గౌతమ్ అదానీ నిలిచారు. ఆయన పోర్ట్‌ఫోలియో కంపెనీల స్టాక్ సోమవారం దాదాపు 10 శాతం పెరిగింది. దీంతో ఆయన అంబానీని వెనకకు నెట్టి మొదటి స్థానాన్ని ఆక్రమించారు. ప్రస్తుతం గౌతమ్ అదానీ నికర విలువ 111 బిలియన్ల యూఎస్ డాలర్లు కాగా, ముఖేష్ అంబానీ ఆస్తి విలువ 109 బిలియన్ డాలర్లుగా ఉంది. వారిద్దరి మధ్య కేవలం 2 బిలియన్ డాలర్లు మాత్రమే తేడా ఉన్నప్పటికీ గ్రూప్ కంపెనీల స్టాక్‌లో పెరుగుదల కారణంగా అదానీ సంపద పెరుగుదల చాలా వేగంగా ఉంది. అంబానీతో పోలిస్తే గౌతమ్ అదానీ ఆస్తుల విలువ భారీగా పెరిగింది. ఇటీవల విడుదలైన లోక్‌సభ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ తర్వాత అదానీ గ్రూప్ స్టాక్ పెరిగింది. సోమవారం మార్కెట్లు ప్రారంభమైన తర్వాత అదానీ పోర్ట్‌ఫోలియో కంపెనీల స్టాక్ దాదాపు 10 శాతం పెరిగి, టాప్ గెయినర్‌గా నిలిచింది.

## ఎల్ఐసీలో అద్భుతమైన పాలసీ..




ఎల్ఐసీలో రకరకాల పాలసీలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో చేసిన డిపాజిట్‌కు మీరు మంచి రాబడి పొందవచ్చు. మీరు ఇందులో డిపాజిట్ చేసినట్లయితే నెలకు రూ.20 వేల పెన్షన్ పొందవచ్చు. ఈ పాలసీ ప్రత్యేకత ఏమిటంటే పాలసీ తీసుకునేటప్పుడు పాలసీదారు జీవితాంతం పెన్షన్ పొందవచ్చు. ఈ ప్లాన్‌లో మీరు మీ కోసం లేదా మీ కుటుంబం కోసం పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ దేశంలోనే అతిపెద్ద బీమా కంపెనీ. ఇది వినియోగదారులకు వివిధ రకాల బీమా పథకాలను అందిస్తుంది. వాటిలో జీవన్ అక్షయ్ ప్లాన్ అనే పాలసీని అందిస్తోంది. ఇందులో డబ్బును డిపాజిట్ చేయడం ద్వారా మీరు మీ జీవితాంతం డబ్బు పొందవచ్చు. ఈ పాలసీ ప్రత్యేకత ఏమిటంటే.. తనకు ఎంత పెన్షన్ వస్తుందో పాలసీదారుకు తెలియదు. మీకు కావాలంటే మీరు ఈ పాలసీలో పెట్టుబడిపై వార్షిక, అర్ధ-వార్షిక, త్రైమాసిక లేదా నెలవారీ పెన్షన్‌ను ఎంచుకోవచ్చు. ఈ ప్లాన్‌లో అనేక ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయి. మీరు పెట్టుబడి పెట్టగానే పాలసీ ప్రారంభమవుతుంది. మూడు నెలల తర్వాత మీరు లోన్ సౌకర్యం కూడా పొందవచ్చు. ఇందులో పెట్టుబడి పెట్టడానికి గరిష్ట పరిమితి లేదు. ఇది ఒక రకమైన సింగిల్ ప్రీమియం నాన్ లింక్డ్ నాన్ పార్టిసిపేటింగ్, పర్సనల్ యాన్యుటీ పాలసీ. ఇందులో కనీసం లక్ష రూపాయల పెట్టుబడి పెట్టాలి. లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తే ఏడాదికి 12 వేల రూపాయల పెన్షన్ వస్తుంది. 35 ఏళ్ల నుంచి 85 ఏళ్ల మధ్య ఉన్నవారు ఈ పాలసీని పొందవచ్చు. ఒకే కుటుంబానికి చెందిన ఎవరైనా ఇందులో జాయింట్ యాన్యుటీ కూడా తీసుకోవచ్చు. ఇక్కడ పెన్షన్ పొందడానికి 10 విభిన్న ఎంపికలు ఉన్నాయి. ఇది వినియోగదారులకు వివిధ రకాల బీమా పథకాలను అందిస్తుంది. వాటిలో జీవన్ అక్షయ్ ప్లాన్ అనే పాలసీని అందిస్తోంది. ఇందులో డబ్బును డిపాజిట్ చేయడం ద్వారా మీరు మీ జీవితాంతం డబ్బు పొందవచ్చు. ఈ పాలసీ ప్రత్యేకత ఏమిటంటే.. తనకు ఎంత పెన్షన్ వస్తుందో పాలసీదారుకు తెలియదు. మీకు కావాలంటే మీరు ఈ పాలసీలో పెట్టుబడిపై వార్షిక, అర్ధ-వార్షిక, త్రైమాసిక లేదా నెలవారీ పెన్షన్‌ను ఎంచుకోవచ్చు. ఇది ఒక రకమైన సింగిల్ ప్రీమియం నాన్ లింక్డ్ నాన్ పార్టిసిపేటింగ్, పర్సనల్ యాన్యుటీ పాలసీ. ఇందులో కనీసం లక్ష రూపాయల పెట్టుబడి పెట్టాలి. లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తే ఏడాదికి 12 వేల రూపాయల పెన్షన్ వస్తుంది.


# ఆ టాటా కారు టీజర్ లాంచ్......



భారతదేశంలో ప్రముఖ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ మంగళవారం తన సోషల్ మీడియాలో ఆల్ట్రోజ్ రేసర్ ఎడిషన్‌ను అధికారికంగా టీజ్ చేసింది. ఆల్ట్రోజ్ రేసర్ ఎడిషన్, ప్రముఖ ఫ్యామిలీ హ్యాచ్‌బ్యాక్‌లో స్పోర్టీ టేక్‌గా నిలుస్తుంది. ఈ కారు జూన్ మధ్యలో విడుదల కానుంది. ఆల్ట్రోజ్ ప్రస్తుతం నాలుగు ఇంజన్ ఎంపికల్లో అందుబాటులో ఉంది. 1.2-లీటర్ సహజంగా-ఆస్పిరేటెడ్ పెట్రోల్, 1.2 లీటర్ బై-ఫ్యూయల్ (సీఎన్‌జీ), 1.2-లీటర్ టర్బోచార్జ్ పెట్రోల్, 1.5-లీటర్ డీజిల్ ఇంజిన్‌తో వస్తుంది. ఆల్ట్రోజ్ రేసర్ 120 హార్స్‌పవర్ (1.2టీసీ కంటే 10 యూనిట్లు ఎక్కువ) ఉత్పత్తి చేసే నెక్సాన్ లైనప్ నుంచి మరింత శక్తివంతమైన 1.2-లీటర్ టర్బోచార్జ్ యూనిట్‌ను విడుదల చేస్తుంది. లాంచ్ సమయంలో ఇంజిన్ 6-స్పీడ్ మాన్యువల్‌తో జత చేసే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. జీఎన్‌సీఏపీ క్రాష్ టెస్ట్‌లో ఆల్ట్రోజ్‌కి 5 స్టార్ లభించింది. ఆల్ట్రోజ్ రేసర్ స్పోర్టియర్ హ్యాండ్లింగ్ కోసం గట్టి చాసిస్, సస్పెన్షన్‌ను పొందవచ్చు. డ్యూయల్ ఎయిర్‌బ్యాగ్‌లు, యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, బ్రేక్ స్వే కంట్రోల్, రియర్ పార్కింగ్ సెన్సార్‌లు ప్రామాణిక భద్రతా పరికరాల్లో భాగంగా ఉంటుంది. వీటితో పాటు ఆల్ట్రోజ్ రేసర్‌కు 6 ఎయిర్‌బ్యాగ్‌లు, రివర్స్ కెమెరా, ఆల్-డిస్క్ బ్రేక్‌లు లభిస్తాయి. ఆల్ట్రోజ్ రేసర్ ఎడిషన్ 2024లో ముందుగా నిర్వహించిన భారత్ మొబిలిటీ షోలో ప్రదర్శించారు. రేసర్ ఎడిషన్ డ్యూయల్-టోన్ కలర్‌లో బోనెట్‌పై స్పోర్టీ లివరీతో ముగిసింది. 16 అంగుళాల అల్లాయ్ వీల్స్ గన్ మెటల్ ఆకృతిలో ఉంటుంది. సాధారణ ఆల్ట్రోజ్ కంటే భిన్నమైన రూపాన్ని కలిగి ఉన్నాయి. డైమెన్షనల్‌గా, రేసర్ ఎడిషన్ 4 మీటర్ల కంటే తక్కువ పొడవును కలిగి ఉంటుంది. రేసర్ ఎడిషన్ టాప్-ఆఫ్-ది-లైన్ ఫీచర్లను ప్యాక్ చేస్తుంది. ముఖ్యంగా సన్‌రూఫ్, లెథరెట్ సీట్లపై 'రేసర్' బ్యాడ్జ్‌తో వస్తుంది. ఈ ఫాబ్రిక్ బాహ్య భాగంలో డ్యూయల్-టోన్ రంగును ప్రతిబింబిస్తుంది. ఏసీ వెంట్‌ల చుట్టూ ఆరెంజ్ ఇన్‌సర్ట్‌లు, గేర్ లివర్ స్పోర్టీ అప్పీల్‌ను పెంచుతాయి. డ్యాష్‌బోర్డ్ పైన ఫ్రీ-స్టాండింగ్, 8 అంగుళాల టచ్‌స్క్రీన్ ఫీచర్‌లతో వస్తుంది. టెక్, కనెక్టివిటీ ఫీచర్లు నెక్సాన్ ఫేస్‌లిఫ్ట్ మాదిరిగానే ఉంటాయని భావిస్తున్నారు.

## యాపిల్ ఫోన్ లవర్స్‌కు గుడ్‌న్యూస్..

# త్వరలోనే ఫోల్డబుల్ ఐఫోన్ లాంచ్




ప్రస్తుత స్మార్ట్ ఫోన్ యుగంలో యాపిల్ కంపెనీ ఫోన్లు రారాజుగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా ఐఫోన్లకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉందంటే వీటి క్రేజ్‌ను అర్థం చేసుకోవచ్చు. పెరుగుతున్న ప్రజాదరణకు అనుగుణంగా యాపిల్ కూడా ఎప్పటికప్పుడు సరికొత్త మోడల్స్‌ను లాంచ్ చేసింది. ముఖ్యంగా ఇటీవల కాలంలో ప్రజలను అధికంగా ఆకర్షిస్తున్న ఫోల్డబుల్ ఫోన్స్‌పై కూడా యాపిల్ కంపెనీ దృష్టి పెట్టింది. అధికారికంగా ఈ వార్త ధ్రువీకరించకపోయినప్పటికీ ఫోల్డబుల్ ఫోన్లపై వస్తున్న ఆదరణ నేపథ్యంలో యాపిల్ ఈ చర్యలు తీసుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. యాపిల్ 2027కు ఫోల్డబుల్ ఫోన్ లాంచ్ చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. సామ్‌సంగ్, వన్‌ప్లస్, వివో ఇతర బ్రాండ్‌లకు పోటీగా యాపిల్ ఫోల్డబుల్ ఫోన్‌ను లాంచ్ చేయనుంది. యాపిల్ కంపెనీ 2027కు ముందు ఫోల్డబుల్ ఫోన్లను లాంచ్ చేసే అవకాశం లేదని పేర్కొంది. యాపిల్ కంపెనీ ఇప్పటికీ కాంపోనెంట్ స్పెసిఫికేషన్‌లు, పనితీరును మూల్యాంకనం చేస్తూనే ఉంది. ఫోల్డబుల్ డిస్‌ప్లేల సరఫరాతో సహా వివిధ వస్తువుల తయారీని పరిగణనలోకి తీసుకున్న తర్వాత యాపిల్ తన ఫోల్డబుల్ ఐఫోన్ కోసం లాంచ్ టైమ్‌లైన్‌ను 2026 నాలుగో త్రైమాసికం నుంచి 2027 మొదటి త్రైమాసికం వరకు వెనక్కి నెట్టిందని ఓ కంపెనీ పేర్కొంది. 2024లో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ షిప్‌మెంట్లు 17.8 మిలియన్ యూనిట్లకు చేరుకుంటాయని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో ఫోల్డబుల్ ఫోన్ షేర్ 1.5 శాతం మాత్రమే. 2022లో 80 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్న శామ్‌సంగ్ ఇప్పుడు వివిధ బ్రాండ్‌ల నుండి పెరిగిన పోటీని ఎదుర్కొన్న తర్వాత 50 శాతం మార్కెట్ వాటాను ఉంచుకోవడానికి కష్టపడుతోంది.

## టాటా గ్రూప్ కీలక నిర్ణయం..!




దేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ ఇటీవల తన ప్యాసింజర్ కార్ల వ్యాపారం, వాణిజ్య వాహనాల వ్యాపారం నుండి విడిపోతున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు ఈ టాటా గ్రూప్ కంపెనీ తన ఫైనాన్స్ యూనిట్ టాటా మోటార్స్ ఫైనాన్స్‌ను టాటా క్యాపిటల్‌తో విలీనం చేయాలని నిర్ణయించుకుంది. షేర్ స్వాప్ ద్వారా ఈ డీల్ పూర్తవుతుంది. ఆదాయపరంగా దేశంలోనే అతిపెద్ద ఆటోమొబైల్ కంపెనీ అయిన టాటా మోటార్స్, షేర్ స్వాప్ డీల్ కింద టాటా మోటార్స్ ఫైనాన్స్‌ను ఎన్‌బిఎఫ్‌సి టాటా క్యాపిటల్‌తో విలీనం చేయనున్నట్లు మంగళవారం ప్రకటించింది. ఈ విలీనం వల్ల కంపెనీలు, వారి కస్టమర్లు ఇద్దరూ ప్రయోజనం పొందుతారు. ప్రణాళిక ప్రకారం.. టాటా మోటార్స్ ఫైనాన్స్ వాటాదారులు ప్రతి 100 ఈక్విటీ షేర్లకు టాటా క్యాపిటల్ 37 ఈక్విటీ షేర్లను స్వీకరిస్తారని కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. టాటా మోటార్స్, టాటా క్యాపిటల్, టాటా మోటార్స్ ఫైనాన్స్ బోర్డులు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (%చీజూ%) స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్ కింద ఈ విలీనాన్ని ఆమోదించాయి. టాటా మోటార్స్ విలీన ప్రక్రియ పూర్తి కావడానికి దాదాపు ఏడాది సమయం పడుతుందని ఓ ప్రకటన విడుదల చేసింది. ఒప్పందం పూర్తయిన తర్వాత కొత్త కంపెనీ టాటా మోటార్స్‌కు 4.7 శాతం వాటా ఉంటుంది. ఈ విలీనం వల్ల టాటా మోటార్స్ ఫైనాన్స్ కస్టమర్లు లేదా రుణదాతలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని కంపెనీ తెలిపింది. టాటా క్యాపిటల్ వాహన రుణాలతో పాటు గృహ, విద్యా రుణాలను కూడా అందిస్తుంది. మంగళవారం ఎన్ఎస్ఈలో టాటా మోటార్స్ షేరు 4.79 శాతం క్షీణించి రూ.904.95 వద్ద ముగిసింది.

# సంస్కరణల వేగానికి సమస్యే....




మోదీ నేతృత్వంలో మూడోసారి ఎన్‌డీఏ కూటమే అధికారం చేపట్టినా, ఆర్థిక, ద్రవ్య సంస్కరణల వేగవంత అమలుకు కొన్ని సవాళ్లు ఎదురవుతాయని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీలు అంచనా వేస్తున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సాధారణ మెజారిటీ భాజపాకి రాకపోవడం, భాగస్వామ్య పార్టీలపై ఆధారపడాల్సి రావడమే ఇందుకు కారణమని ఫిచ్, మూడీస్ సంస్థలు తాజా నివేదికల్లో పేర్కొన్నాయి. 'ఎన్‌డీఏ కూటమే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నా, ఆధిక్యత తక్కువగా ఉన్నందున, ప్రభుత్వ సంస్కరణల అజెండాకు సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది. 543 లోక్‌సభ సీట్లకు గాను 240 సీట్లు పొందిన భాజపా, తన భాగస్వామ్య పార్టీల నుంచి మరో 53 మంది మద్దతు పొందడం ద్వారా.. మొత్తం మీద 293 సీట్ల మెజారిటీని దక్కించుకుంది. అయినా కూడా సంస్కరణలను వేగంగా అమలు చేయడం క్లిష్టం కావొచ్చు. భూ, కార్మిక సంస్కరణల విషయంలో అడుగులు ఆలస్యం కావొచ్చు.

## సంస్కరణల వేగానికి సమస్యే....




మోదీ నేతృత్వంలో మూడోసారి ఎన్‌డీఏ కూటమే అధికారం చేపట్టినా, ఆర్థిక, ద్రవ్య సంస్కరణల వేగవంత అమలుకు కొన్ని సవాళ్లు ఎదురవుతాయని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీలు అంచనా వేస్తున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సాధారణ మెజారిటీ భాజపాకి రాకపోవడం, భాగస్వామ్య పార్టీలపై ఆధారపడాల్సి రావడమే ఇందుకు కారణమని ఫిచ్, మూడీస్ సంస్థలు తాజా నివేదికల్లో పేర్కొన్నాయి. 'ఎన్‌డీఏ కూటమే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నా, ఆధిక్యత తక్కువగా ఉన్నందున, ప్రభుత్వ సంస్కరణల అజెండాకు సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది. 543 లోక్‌సభ సీట్లకు గాను 240 సీట్లు పొందిన భాజపా, తన భాగస్వామ్య పార్టీల నుంచి మరో 53 మంది మద్దతు పొందడం ద్వారా.. మొత్తం మీద 293 సీట్ల మెజారిటీని దక్కించుకుంది. అయినా కూడా సంస్కరణలను వేగంగా అమలు చేయడం క్లిష్టం కావొచ్చు. భూ, కార్మిక సంస్కరణల విషయంలో అడుగులు ఆలస్యం కావొచ్చు. హిందూత్వంపై కాకుండా.. ఆర్థిక వ్యవస్థ, ప్రజల జీవన ప్రమాణాలను పెంచేలా ప్రభుత్వం దృష్టి సారించాలనేలా ఓటర్లు తీర్పు ఉంది. ప్రతిష్ఠాత్మక రామ మందిరాన్ని నిర్మించిన ఉత్తరప్రదేశ్‌లో భాజపాకు 33 సీట్లే లభించాయి. 2019లో ఇక్కడ 63 సీట్లు రావడం గమనార్హం. ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

# వందే భారత్ సగటు వేగం తగ్గింది



న్యూఢిల్లీ: వందే భారత్ రైళ్ల సగటు వేగం 2020-21 లోని గంటకు 84.84 కిలోమీటర్ల నుంచి 2023- 24లో గంటకు 76.25 కిలోమీటర్లకు తగ్గిందని రైల్వే మంత్రిత్వశాఖ ఒక ఆర్‌టిఐ ప్రశ్నకు సమాధానంలో తెలియజేసింది. 'భారీ స్థాయిలో మౌలిక వసతుల కల్పన పని' కారణంగా కొన్ని చోట వందే భారత్ రైళ్లే కాకుండా అనేక ఇతర రైళ్లు కూడా ముందు జాగ్రత్తగా తక్కువ వేగంతో వెళుతున్నాయని రైల్వే అధికారులు వెల్లడించారు. 'అంతే కాదు. సంక్లిష్టమైన ప్రాంతాల్లో కొన్ని వందే భారత్ రైళ్లను ప్రారంభించడమైంది. అక్కడ భౌగోళిక కారణాలు లేదా తీవ్ర వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వేగంపై పరిమితులు ఉన్నాయి' అని రైల్వే అధికారి ఒకరు తెలిపారు. ముంబయి సిఎస్‌ఎంటి, మడ్గావ్ మధ్య వందే భారత్ రైలును ఒక ఉదాహరణగా సెంట్రల్ రైల్వే జోన్ అధికారి ఒకరు ఉటంకిస్తూ, 'కొంకణ్ రైల్వే ప్రాంతం చాలా వరకు 'ఘాట్' సెక్షన్. అక్కడ రైళ్లు తక్కువ ఎత్తు ఉన్న పర్వత శ్రేణుల మీదుగా వెళుతుంటాయి. అది సంక్లిష్టమైన ప్రదేశం. వేగం పెంపు భద్రతపై రాజీ పడడమే అవుతుంది' అని వివరించారు. 'వర్షాకాలంలో పరిస్థితులు అత్యంత సవాల్‌గా మారతాయి. అన్ని రైళ్లకు గరిష్ఠ వేగాన్ని గంటకు 75 కిలోమీటర్లుగా పాటించవలసి ఉంటుంది' అని ఆయన చెప్పారు. ఆర్‌టిఐ ద్వారా సంపాదించిన డేటా ప్రకారం వందే భారత్ రైళ్ల సగటు వేగం 2020-21లో 84.48గా ఉండగా, అది 2022-23లో 81.38కి, 2023-24లో 76.25కు తగ్గింది' అని ఆర్‌టిఐ దరఖాస్తుదారుడు మధ్య ప్రదేశ్‌కు చెందిన చంద్రశేఖర్ గౌర్ తెలియజేశారు. 2019 ఫిబ్రవరి 15న ప్రారంభించిన వందే భారత్ సెమీ హై స్పీడ్ రైలు. అది గరిష్ఠంగా గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. అయితే, అది ఢిల్లీ- ఆగ్రా మార్గంలో మినహా దేశంలో ఎక్కడా అనువుగాని రైలుమార్గం పరిస్థితుల కారణంగా గంటకు 130 కిలోమీటర్లకు మించి వెళ్లజాలదు. 'ఢిల్లీ, ఆగ్రా మధ్య కొన్ని ట్రాక్ సెగ్మెంట్లను దేశంలో తొలి సెమీ హై స్పీడ్ రైలు గతిమాన్ ఎక్స్‌ప్రెస్ కోసం 2016లో అభివృద్ధి చేయడమైంది. ఆ సెగ్మెంట్లలో మాత్రమే వందే భారత్ కూడా గంటకు 160 కిమీ వేగంతో వెళుతుంది. తక్కిన ప్రదేశాల్లో దాని గరిష్ఠ వేగం గంటకు 130 కిమీ లేదా అంతకు తక్కువ' అని మరొక రైల్వే అధికారి వివరించారు. రైల్వే శాఖ వందే భారత్ వేగం అవసరాల కోసం రైలు పట్టాలను అప్‌గ్రేడ్ చేస్తున్నదని,'ఈ కారణాలతోనే వివిధ ప్రదేశాల్లో జాగ్రత్తలు పాటిస్తున్నారు' అని ఆయన తెలిపారు. 'రైలు పట్టాల అప్‌గ్రేడ్‌లు పూర్తి అయిన తరువాత గంటకు 250 కిమీ వేగానికి పెంచగలం' అని ఆ అధికారి తెలిపారు. వందే భారత్ వేగం సగటు వేగం కన్నా తక్కువగా ఉన్న రూట్లు కొన్ని డెహ్రాడూన్- ఆనంద్ విహార్ (గంటకు 63.42 కిమీ), పాట్నా%-% రాంచీ (గంటకు 62.9 కిమీ), కోయంబత్తూరు- బెంగళూరు కంటోన్మెంట్ (గంటకు 58.11 కిమీ). తొలి వందే భారత్‌ను 2019 ఫిబ్రవరిలో ప్రవేశపెట్టడమైందని, ఆ తరువాత ఐదు సంవత్సరాలకు పైగా గడిచాయని, కానీ ఈ రైలు గరిష్ఠ నిర్వహణ వేగం గంటకు 160 కిమీ అందుకునేలా ఏ రూట్‌లోనూ పట్టాలను రైల్వే శాఖ ఇంతవరకు మార్చలేదని పట్టాల నిర్మాణంలో పాల్గొనే ఒక నిపుణుడు చెప్పారు. అయితే, వందే భారత్ రైళ్లు అత్యంత ప్రజాదరణ పొందాయని, మార్చి 31 వరకు 2.15 కోట్ల మందికి పైగా ఈ రైళ్లలో ప్రయాణించారిన రైల్వే మంత్రిత్వశాఖ తెలిపింది.

# రాజీనామాకే ఫడ్నవీస్ మొగ్గు..

## మహా 'డిప్యూటీ సీఎం'కు కేంద్ర హోంమంత్రి ఏం చెప్పారు..?!




న్యూఢిల్లీ: మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా రాజీనామా చేయాలన్న నిర్ణయానికే కట్టుబడి ఉన్నట్లు దేవేంద్ర ఫడ్నవీస్ చెప్పారు. తాజా లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో ఫేలవ ఫలితాలు వచ్చినందుకు బాధ్యత వహిస్తూ డిప్యూటీ సీఎంగా వైదొలగాలని ఫడ్నవీస్ నిర్ణయించుకున్నారు. ఈ సంగతి తెలిసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. ఫడ్నవీస్ కు ఫోన్ చేసి ప్రభుత్వంలో కొనసాగాలని కోరినట్లు సమాచారం. శివసేన ఏక్‌నాథ్ షిండే వర్గం, అజిత్ పవార్ సారధ్యంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) వర్గం, బీజేపీ కలిసి ఏర్పాటు చేసిన మహాయుతి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ఫడ్నవీస్ కొనసాగుతున్నారు. 2019 లోక్ సభ ఎన్నికల్లో మహారాష్ట్రలోని 48 స్థానాలకు 41 బీజేపీ, శివసేన గెలుచుకున్నాయి. కానీ, ప్రస్తుత ఎన్నికల్లో కేవలం 17 స్థానాల్లో మాత్రమే విజయం సాధించాయి. మరోవైపు, కాంగ్రెస్ పార్టీ, శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్) కలిసి 30 స్థానాల్లో గెలుపొందాయి. ఈ నేపథ్యంలో బుధవారం ఎన్నికల ఫలితాలు వెలువడుతుండగానే ఫడ్నవీస్ తన రాజీనామా ప్రకటన చేశారు.

గురువారం సీఎం ఏక్‌నాథ్ షిండే నిర్వహించిన సమీక్షా సమావేశంలో కూడా ఫడ్నవీస్ దిగువన కూర్చుండి పోయారు. మరోవైపు కేంద్ర మంత్రి అమిత్ షాను కలిసినప్పుడు ఫడ్నవీస్ ఇదే విషయాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. ఆదివారం ప్రధానిగా నరేంద్రమోదీ మూడోసారి ప్రమాణం చేసిన తర్వాత మాట్లాడదాం అని ఫడ్నవీస్‌కు అమిత్ షా నచ్చ చెప్పినట్లు సమాచారం.

## మీసం మెలేసిన మెగా బ్రదర్ నాగబాబు..

# వారి కోసమే అంటూ ట్వీట్



హైదరాబాద్: ఏపీ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ ప్రభంజనంలా మారారు. పొత్తు కోసం మధ్యవర్తిత్వం వహించి ఎన్డీయే కూటమికి ఎవరూ ఊహించని విజయాన్ని అందించారు. పవన్ కల్యాణ్ అంటే పవనం కాదు.. ఓ తుఫాను అని ఏకంగా ప్రధాని మోదీతోనే అనిపించుకున్నారు. తమ్ముడికి దక్కిన ఈ సక్సెస్‌తో మెగా బ్రదర్, జనసేన నేత నాగబాబు కూడా సంతోషంలో మునిగిపోయారు. తన ఆనందాన్ని ట్విట్టర్ (ఎక్స్) ద్వారా పంచుకుంటూనే.. తమ ప్రత్యర్థులకు చురకలు అంటిస్తున్నారు. ఈ క్రమంలోనే నాగబాబు చేసిన ఓ ట్వీట్ వైరల్‌గా మారింది. ట్విట్టర్ (ఎక్స్) వేదికగా మెగా బ్రదర్ ఒక ఫొటోను షేర్ చేశారు. అందులో మీసం తిప్పుతూ సీరియస్ లుక్‌లో నాగబాబు ఉన్నారు. ఈ ఫొటోకు నాగబాబు ఒక కొటేషన్ కూడా ఇచ్చారు. ' ఈ మీసం తిప్పింది జనసేనాని 100% స్ట్రైక్ రేటుతో కొట్టాడని కాదు.. కూటమి అఖండ విజయం సాధించిందని కాదు.. ఈ ధర్మపోరాటంలో పోరాడి గెలిచిన ప్రతి ఆంధ్రుడి తరఫున గర్వంతో తిప్పుతున్న ఈ మీసం..' అంటూ ఓ రాసుకొచ్చారు. ఇది చూసిన పలువురు రాజకీయ విశ్లేషకులు వైసీపీ నాయకులను రెచ్చగొట్టేందుకే ఇలాంటి ట్వీట్‌చేసి ఉంటారని భావిస్తున్నారు. పవన్ కల్యాణ్ జనసేన పార్టీని స్థాపించినప్పటి నుంచి తమ్ముడి వెంటే నాగబాబు ఉన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు తనవంతుగా కృషి చేశారు. నాగబాబు గత ఎన్నికల్లో అనకాపల్లి నుంచి జనసేన తరఫున ఎంపీగా పోటీ చేశారు. కానీ వైసీపీ ప్రభంజనంలో ఆయన ఓడిపోయారు. అయినప్పటికీ రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉంటూ.. తమ్ముడికి అండగా నిలబడ్డారు. 2024 ఎన్నికల్లో నరసాపురం నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు అంతా సిద్ధం చేసుకున్నారు. కానీ పొత్తు ధర్మంతో పవన్ కల్యాణ్ ఆ సీటును బీజేపీకి త్యాగం చేశారు. దీంతో ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకున్నప్పటికీ జనసేన విజయం కోసం అహర్నిశలు కష్టపడ్డారు. ముఖ్యంగా పిఠాపురంలో పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఇప్పుడు కూటమి విజయం సాధించి.. అధికారంలోకి రావడంతో టీటీడీ చైర్మన్ పదవిని నాగబాబుకు ఇప్పించేందుకు పవన్ కల్యాణ్ ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరిగింది. అయితే అదంతా వట్టి పుకార్లేనని ఆ వార్తలను నాగబాబు ఖండించారు. మరి కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత నాగబాబుకు ఏ పదవి ఇస్తారో చూడాలి!

# కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుపై కాంగ్రెస్ పగటి కలలు : అగ్నిమిత్రా పాల్




వంద లోక్‌సభ స్థానాలు కూడా దాటని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుపై కలలు కంటోందని పశ్చిమ బెంగాల్ బీజేపీ నేత అగ్నిమిత్రా పాల్ అన్నారు. రాహుల్ గాంధీ ఇండియా కూటమి నేతలతో వేర్వేరుగా సంప్రదింపులు జరుపుతున్నారనే వార్తలపై ఆమె స్పందించారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడం కలగానే మిగిలిపోతుందని ఎద్దేవా చేశారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలో మళ్లీ ఎన్డీయే ప్రభుత్వం కొలువుతీరుతుందని అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో తమకు ఆశించిన స్థానాలు రాలేదని, పార్టీకి వాటిల్లిన నష్టానికి కారణాలపై తాము మేథోమథనం జరుపుతామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు సంబంధించి తాము గ్రామ స్థాయిలో ప్రజలకు చేరవేయడంలో తాము విజయవంతం కాలేదని తెలిపారు. బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడాలంటే పార్టీలో లోటుపాట్లను చక్కదిద్దడంపై దృష్టి సారించాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

# నెహ్రూతో మోదీ పోలిక అర్ధరహితం : చిదంబరం ఎద్దేవా




న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగాల్లో తనను మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూతో పోల్చుకుంటున్నారు కాంగ్రెస్ నేత, కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి పీ చిదంబరం అన్నారు. నెహ్రూతో పోల్చుకునే స్థాయి మోదీకి లేదని స్పష్టం చేశారు. నెహ్రూతో మోదీ తనను పోల్చుకోవడాన్ని తాము తోసిపుచ్చుతున్నామని చెప్పారు. ఈ తరహా పోలికలను దేశ ప్రజలు కూడా తిరస్కరిస్తారని అన్నారు. మోదీ హయాంలో బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా 282, 303, 240 స్థానాలు వచ్చాయని చెప్పారు. జవహర్‌లాల్ నెహ్రూ కాంగ్రెస్‌కు తన హయాంలో వరుసగా 361, 374, 364 సీట్లను సాధించిపెట్టారని గుర్తుచేశారు. ఇక లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడులో విపక్ష ఇండియా కూటమి ఘన విజయం సాధించిందని, తమిళనాడు, పుదుచ్చేరి ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని చిదంబరం చెప్పారు.

# సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ చైర్మన్ పీఠం బీఆర్ఎస్ కైవసం



**సిరిసిల్ల:** సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ చైర్మన్ పదవి బీఆర్ఎస్ కైవసమైంది. చైర్మన్‌గా రాపెల్లి లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్‌గా అడ్డగట్ల మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సింగిల్ నామినేషన్ దాఖలుతో చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక ఏకగ్రీవమైంది. కాగా, కొత్తగా ఎన్నికైన పాలకవర్గానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికల్లో బీఆర్ఎస్ జయకేతనం ఎగురవేసింది. 12 డైరెక్టర్ స్థానాలకు గురువారం జరిగిన ఎన్నికల్లో 8 స్థానాల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందగా, ఇద్దరు ఇండిపెండెంట్లు, బీజేపీ, కాంగ్రెస్ తరఫున ఒక్కో అభ్యర్థి గెలుపొందారు. గెలిచిన ఇద్దరు ఇండిపెండెంట్లలో ఒకరు గుడ్ల సత్యానందం బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. దీంతో బీఆర్ఎస్ మద్దతుదారుల సంఖ్య 9కి చేరింది. ఈ క్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కోసం బీఆర్ఎస్ ప్యానల్ మాత్రమే నామినేషన్ దాఖలు చేసింది. సింగిల్ నామినేషన్ దాఖలు కావడంతో చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక ఏకగ్రీవమైంది.

**ఫలించిన కేటీఆర్ వ్యూహం**

అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యూహం ఫలించింది. ఎన్నికల ముందు రెండు రోజులుగా ఓటర్లకు స్వయంగా ఫోన్ చేసి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేటీఆర్ చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఓటర్లు బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించారు. దీంతో వారికి కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు.

# భారత్‌లో ఏడాదిలోగా మధ్యంతర ఎన్నికలు : భూపేష్ బఘేల్



న్యూఢిల్లీ: దేశంలో ఏడాదిలోగా మధ్యంతర ఎన్నికలు వస్తాయని కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ నేత, చత్తీస్‌ఘఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్ పేర్కొన్నారు. ఎన్డీయే ఎంపీలు తదుపరి ప్రధానిగా, ఎన్డీయే పక్ష నేతగా నరేంద్ర మోదీ వైపు మొగ్గుచూపిన రోజే ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఆరు నెలల నుంచి ఏడాదిలోగా దేశంలో మధ్యంతర ఎన్నికలు వస్తాయని పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ భూపేష్ బఘేల్ వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్, రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మల పదవులకు ఎసరొచ్చిందని ఆయన పేర్కొన్నారు. రోజుకు మూడు సార్లు దుస్తులను మార్చే వారు అదే డ్రెస్‌తో రోజుకు మూడు సమావేశాలకు హాజరవుతున్నారని ప్రధాని మోదీని ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. ఇక వారు ఏం తింటున్నాం, తాగుతున్నాం, ఏ దుస్తులు వేసుకుంటున్నామనేది వారు ఇక పట్టించుకోరని ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో దేశ ప్రజలు బీజేపీకి సరైన గుణపాఠం నేర్పారని అన్నారు.

## ఏపీలో కొత్త సీఎస్ చర్యలు షురూ.. సీఎంవోలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఐఏఎస్‌ల బదిలీ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి గా నీరభ్‌కుమార్ ప్రసాద్ బాధ్యతలు చేపట్టిన కొద్ది గంటల్లోనే సీఎంవోలో పనిచేస్తున్న ముగ్గురు ఐఏఎస్ అధికారుల బదిలీలు సంచలనం కలిగిస్తోంది . వైసీపీ పాలనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాకముందే వారిని అక్కడి నుంచి బదిలీల ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి కార్యాలయంలో( సీఎంవో)లో పనిచేస్తున్న ముగ్గురు ఐఏఎస్ లను సీఎస్ శుక్రవారం బదిలీ చేశారు. పూనం మాలకొండయ్య , రేవు ముత్యాలరాజు, నారాయణ్ భరత్ గుప్తా ను సాధారణ పరిపాలనశాఖలో రిపోర్టు చేయాలని సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డ తరువాత అత్యధిక మెజారిటీ సాధించిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిసేందుకు వెళ్లిన ముగ్గురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను వెనక్కి పంపించేశారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com